

దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక



Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 206 | ది. 20-10-2024 | విజయవాడ | ఆదివారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## ప్రశాంతంగా ముగిసిన పదిహేనవ రోజు ఉపాధ్యాయ అర్హత పరీక్షలు

**విజయవాడ,అక్టోబరు 19 (వార్తాప్రభ) :** ఉపాధ్యాయ అర్హత పరీక్షలలో భాగంగా పదిహేనవ రోజు అనగా 19/10/2024 తేదీన ఉదయం, మధ్యాహ్నం పేపర్-2ఏ సాంఘిక శాస్త్ర విభాగంలో అభ్యర్థులకు ఉపాధ్యాయ అర్హత పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలలో మొత్తం 23219 మందికి గాను 20350 మంది అభ్యర్థులు అనగా 87.64 శాతం మంది హాజరయ్యారు. ఉదయం 68 సెంటర్లలో జరిగిన పేపర్-2ఏ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల అర్హత పరీక్షకు 12867 మందికి గాను 11184 మంది అనగా 86.92 శాతం మంది హాజరయ్యారు. అదేవిధంగా మధ్యాహ్నం 63 సెంటర్లలో జరిగిన పేపర్-2ఏ సాంఘిక శాస్త్ర అభ్యర్థుల ఉపాధ్యాయ అర్హత పరీక్షలకు 10352 మందికి గాను 9166 మంది అనగా 88.54 శాతం మంది హాజరయ్యారు. పదిహేనవ రోజు జరిగిన ఉపాధ్యాయ అర్హత పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి ఏపీ టెట్ కన్వీనర్ ఎం.వి. కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు.

# చంద్రబాబు సాయం కోరిన అమిత్ షా...!

**హైదరాబాద్,అక్టోబరు 19 (వార్తాప్రభ) :** బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. ఉత్తరాదిపై పట్టు సాధించినా.. దక్షిణాదిపై మాత్రం ఆ పార్టీకి ఇంకా పట్టు దక్కలేదు. ఒక్క కర్ణాటక మినహా మిగిలిన ఏ ఒక్క దక్షిణాది రాష్ట్రాల్లోనూ బీజేపీ.. ఏదో ఒక ప్రాంతీయ పార్టీతో పొత్తు పెట్టుకోత తప్పని పరిస్థితి. అయితేనేం.. ఏపీలో టీడీపీ లాంటి బమైన మిత్రపక్షం లభించడంతో ఈ సారి అయినా దక్షిణాదిలో ఒకింత పట్టు బిగిద్దామన్న దిశగా బీజేపీ నేతలు పావులు కదుపుతున్నారు. అందుకు గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)కి త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఈ తరహా పావులు కదిపేందుకు సన్నాహాలు చేస్తున్నారు. గురువారం చండీఘడ్ లో జరిగిన హర్యానా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఏర్పాటైన ఎన్డీఏ పక్షాల భేటీలోనే ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. బీజేపీ కీలక నేత, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడితో ఈ విషయంపై ప్రత్యేకంగా చర్చించారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో మీరు కాస్తంత సాయం చేస్తే.. అటు బీఆర్ఎస్ తో పాటు ఇటు కాంగ్రెస్ ను కూడా చిత్తు చేసి హైదరాబాద్ మేయర్ పీఠాన్ని చేజిక్కించుకుంటామని అమిత్ షా.. చంద్రబాబుతో అన్నారట. ఎలాగూ ఇటీవలి సార్వత్రిక ఎన్నికల్లో కలిసి పోటీ చేసిన నేపథ్యంలో బీజేపీ, టీడీపీల మధ్య అప్పటిదాకా కొనసాగిన పొరపొచ్చాలన్నీ దూరమైపోయాయి. ఈ నేపథ్యంలో చంద్రబాబుతో మరింత సఖ్యతగా మెలిగేందుకు ఇటు అమిత్ షాతో పాటుగా అటు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా అమితాసక్తి కనబరుస్తున్నారు. ఇలాంటి సుహృద్భావ వాతావరణంలో జరిగిన భేటీలో అమిత్ షా.. జీహెచ్ఎంసీ ఎన్నికలను ప్రస్తావించడం, ఎన్నికల్లో టీడీపీ మద్దతు కోరడంతో చంద్రబాబు కూడా సానుకూలంగానే స్పందించినట్లు సమాచారం. అంటే.. రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీకి టీడీపీకి మద్దతు ఇవ్వడం ఖాయమనే చెప్పాలి. ఎన్నికల్లో టీడీపీ కూడా పోటీ చేస్తుందా? లేదా? అన్న అంశాన్ని పక్కనపెడితే.. గతంలో కంటే రానున్న ఎన్నికల్లో బీజేపీ మంచి ఫలితాలను సాధించడమైతే ఖాయమేనని చెప్పక తప్పదు. వాస్తవానికి 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఏపీలో బీజేపీ, జనసేనతో కలిసి టీడీపీ పోటీ చేసింది. వెరసి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో టీడీపీ కూడా భాగస్వామ్య పక్షమే. అంతేకాదండోయ్.. ఎన్డీఏలోని భాగస్వామ్య పక్షాల్లో టీడీపీనే అత్యంత బలమైన పార్టీ కూడా. ఇక టీడీపీకి.. ప్రత్యేకించి హైదరాబాద్ లో మంచి పట్టు ఉంది. కూకట్ పల్లి వంటి ప్రాంతాల్లో టీడీపీని ఢీకొట్టడం ఇతర పార్టీలకు దుస్సాధ్యమన్న విషయం ఇప్పటికే పలుమార్లు నిరూపితమైంది. 2014 సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో ఇతర ప్రాంతాల పరిస్థితి ఎలా ఉన్నా.. హైదరాబాబద్ పరిధిలో మాత్రం టీడీపీ మెజారిటీ ఎమ్మెల్యే సీట్లను గెలుచుకుని సత్తా చాటింది. ఆ తర్వాత మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో చంద్రబాబు పూర్తిగా ఏపీపైనే దృష్టి సారించాల్సి వచ్చింది. అయితే ఇప్పుడు బీజేపీ నుంచి ప్రతిపాదన రావడంతో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఆ పార్టీకి మద్దతు ఇవ్వడంతో చంద్రబాబు అక్కడికక్కడే ఒప్పేసుకున్నట్లుగా సమాచారం. గడచిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అధికార బీఆర్ఎస్, బీజేపీల మధ్యే పోటీ జరిగింది. కాంగ్రెస్ అసలు పోటీలో ఉన్నట్లుగానే కనిపించలేదు. మజ్లిస్ పార్టీ లేకపోతే.. మేయర్ పీఠం బీజేపీనే వరించేదన్న రీతిలో కమలనాథులు సత్తా చాటారు. ఎన్నికల ఫలితాల్లో విజయానికి అతి సమీపంలోకి వచ్చి అడుగు దూరంలో నిలిచిపోయారు. నాటి ఫలితాల తీరు, మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీకి వచ్చిన సీట్లు తదితరాలను బేరీజు వేసుకున్న మీదటే చంద్రబాబుతో అమిత్ షా భేటీకి సిద్ధమయ్యారు. అమిత్ షా అనుకుంటున్నట్లుగా జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీకి టీడీపీ మద్దతు లభిస్తే.. ఈ దఫా భాగ్యనగరి మేయర్ పీఠంపై కమలనాథులు కూర్చోవడం ఖాయమేనన్న వాదనలు వినిపిస్తున్నాయి.

# చంద్రబాబు నేతృత్వంలో స్వర్ణాంధ్ర ఆవిష్కృతం

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి,అక్టోబరు 19 (వార్తాప్రభ) :** రాజధాని అమరావతి పనులు పున:ప్రారంభంపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో స్వర్ణాంధ్ర ఆవిష్కృతం కావడం తథ్యమని ఆమె ధీమా వ్యక్తంచే శారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రుల కలల రాజధాని అమరావతి అని, దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారంతా రాజధాని నిర్మాణంపై ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్నార న్నారు. ఈ నేపథ్యంలో తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ... సీఎం చంద్రబాబునాయుడు అమరా వతి రాజధాని పనుల పున:ప్రారంభానికి చర్యలు తీసుకోవడంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారిలో ఆనందం నెల కొందన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల ముందు అమరావతి రాజధానిని నిర్మిస్తామని సీఎం చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, శనివారం రాజధాని పనులకు శ్రీకారం చెట్టార న్నారు. రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ ఎన్డీయే ప్రభుత్వాలు ఉండడంతో రాష్ట్రంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.15 వేల కోట్లు ఇవ్వడానికి ముందుకొచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో, రాజధాని నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబునాయుడు శ్రీకా రం చుట్టడడంపై మంత్రి హర్షం వ్యక్తం చేస్తూ.. ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. మరో వైపు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.2,800 కోట్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. త్వరలోనే పోలవరం పనులు కూడా ప్రారంభం కాను న్నాయన్నారు. అమరావతి రాజధాని, పోలవరం పను లు పూర్తయితే ఆంధ్రప్రదేశ్. దేశంలోనే అగ్రస్థాన ంలో ఉండడం ఖాయమన్నారు. గడిచిన అయిదేళ్ల జగన్ పాలన ఏపీ వాసులకు పీడకలగా మారిందన్నా రు. కేవలం బటన్ నొక్కడం తప్ప మరే ఇతర అభివృద్ధి పనులు చేపట్టకుండా, రాష్ట్రాన్ని అథోగతి పాల్జేశారని మండిపడ్డారు. అసమర్థ జగన్ పాలన ఆంధ్రప్రదేశ్ 30 ఏళ్లు వెనక్కిమళ్లిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు మరోసారి అధికారం చేపట్టడం వల్ల ఏపీకి పూర్వవైభవం వచ్చిందన్నారు, అభివృద్ధిని, సంక్షేమానికి జోడు గుర్రాళ్ల మాదిరిగా సీఎం చంద్రబాబు పరుగులు తీయిస్తున్నారని మంత్రి సవిత ఆ ప్రకటనలో కొనియాడారు.

# కాంగ్రెస్ తో దోస్తీ చేసేది మీ అయ్యే

- కేటీఆర్ ట్వీట్ పై నిప్పులు చెరిగిన కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్,అక్టోబరు 19 (వార్తాప్రభ) :** "నాకు రేవంత్ రెడ్డితో దోస్తానా ఉంటే మీ ప్రభుత్వం పడిపోయే ప్రమాదముందని ఇట్ల మీడియా ముందు మాట్లాడతమా? నేనే కాదు... ఎవరితోనైనా దోస్తానా? ఉంటే ఫోన్ లో మాట్లాడుకుంటరే తప్ప మీడియాతో మాట్లాడరు కదా... అంతెందుకు మీ అయ్యకు కాంగ్రెస్ పెద్దలతో దోస్తానా ఉంది కాబట్టే ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం కేసుల్లో అరెస్ట్ కాకుండా తప్పించుకునేందుకే చీకట్లో ఢిల్లీకి పోయి కాంగ్రెస్ పెద్దలతో మాట్లాడుకుని డబ్బు సంచులు ఇచ్చి వచ్చింది వాస్తవం కాదా? ఆ కేసులు విచారణకు రాకుండా ఢిల్లీ పెద్దల ముందు సాగిలపడ్డది నిజం కాదా?" అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాజీ మంత్రి కేటీఆర్ పై నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ ను కాపాడేందుకు బండి సంజయ్ తాపత్రయపడుతున్నారంటూ కేటీఆర్ చేసిన ట్వీట్ కు తీవ్రస్థాయిలో ఘాటుగా బదులిచ్చారు. ఈరోజు ఉదయం పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వచ్చిన బండి సంజయ్ మీడియా కేటీఆర్ చేసిన ట్వీట్ ను ప్రస్తావించగా స్పందించారు. ఆయనేమన్నారంటే... మీరు పదేళ్లు అధికారంలో ఉన్నరు కదా.... రేవంత్ రెడ్డిపై ఓటుకు నోటు కేసు ఉన్నది కదా? ఎందుకు తేల్చలేకపోయారు? ఎందుకు ఆ కేసును నీరుగార్చారు? రేవంత్ తో దోస్తానా ఉన్నది మీకా? మాకా? కేటీఆర్ అహంకారంవల్లే బీఆర్ఎస్ పార్టీకి ఇయాళ ఈ గతి పట్టింది. అయినా కేటీఆర్ కు అహంకారం తగ్గలే. అందుకే బీఆర్ఎస్ గ్రాఫ్ పెరిగే పరిస్తితి కూడా లేదు. ఆయన బాధ భరించలేకే వాళ్ల అయ్య కేసీఆర్ ఫాంహౌజ్ కే పరిమితమై పండుకున్నడు. కేటీఆర్ వల్ల ఆ పార్టీ పూర్తిగా సర్వనాశనమవడం ఖాయం..

# డ్రోన్ సమ్మిట్ కు చకచకా ఏర్పాట్లు

- పున్నమీ ఘాట్ వద్ద డ్రోన్ షో
- ఏర్పాట్లు పరిశీలించిన డ్రోన్ కార్పొరేషన్ ఎండీ దినేష్ కుమార్



**విజయవాడ,అక్టోబరు 19 (వార్తాప్రభ) :** ఈ నెల 22-23 వ తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న అమరావతి డ్రోన్ సమ్మిట్-2024కు ఏర్పాట్లు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. రెండు రోజుల సదస్సు సరిగే మంగళగిరి సీకే కెన్వెన్షన్ లోనూ, ఇటు 22వ తేదీ సాయంత్రం విజయవాడ కృష్ణానది తీరాన ఉన్న పున్నమీ ఘాట్ వద్ద మెగా డ్రోన్ షో నిర్వహణకు ఏర్పాట్లు చకచకా జరిగిపోతున్నాయి. పున్నమీ ఘాట్ వద్ద నిర్వహించే డ్రోన్ షోకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా అధికారులతో కలిసి డ్రోన్ కార్పొరేషన్ ఎండీ కె. దినేష్ కుమార్ పరిశీలించారు. ఎన్టీఆర్ జిల్లా ఇంఛార్జి కలెక్టర్ నిధి మీనా, విజయవాడ నగర పోలీసు కమీషనర్ ఎస్వీ రాజశేఖర్‌బాబు, విజయవాడ నగర పాలక సంస్థ కమీషనర్ ధ్యాన చంద్ర తదితర ఉన్నతాధికారులతో కలిసి పున్నమీఘాట్‌లో చేపడుతున్న ఏర్పాట్ల గురించి చర్చించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనతోపాటు మంత్రులు, వీవీఐపీలు, ఈ డ్రోన్ షో తిలకించడానికి వస్తుండటంతో భద్రత ఏర్పాట్లు ఎలా చేయాలి, ఎవరెవరికి ఏఏ ప్రాంతాల్లో ఈ షో తిలకించేలా ఏర్పాట్లు చేయాలి అనే దానిపైన అధికారులు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ షో తిలకించడానికి ప్రజలు పెద్ద ఎత్తున వచ్చే అవకాశమున్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా, పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలని డ్రోన్ కార్పొరేషన్ ఎండీ దినేష్ కుమార్ పోలీసు అధికారులను కోరారు. డ్రోన్ షోతో పాటు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రాకర్ షో కూడా ఉంటుంది కాబట్టి ఆయా కార్యక్రమాలు తిలికించడానికి ఇబ్బందులు లేకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. షో తిలకించడానికి వచ్చే ప్రజలకు మంచినీరు, తదితర సదుపాయాలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. వాహనాల పార్కింగు ఎక్కడ చేయాలి, ఏఏ వాహనాలను లోనికి అనుమతించాలి తదితర అంశాల గురించి అధికారులు చర్చించారు.

# రాజధాని అమరావతికి మళ్లీ ప్రాణప్రతిష్ఠ చేశాం

## అమరావతిలో రాజధాని పున:నిర్మాణ పనులను ప్రారంభించిన సీఎం

- అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు...కానీ రూ.లక్ష కోట్లవుతాయని పదేపదే గత పాలకుల అబద్ధాలు.
- రాష్ట్రాభివృద్ధి కోసమే విజన్ 2047... 420లకు నా విజన్ అర్థంకాదు
- విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తాం...
- కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటుతో అభివృద్ధి చేస్తాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు








**అమరావతి,అక్టోబరు 19 (వార్తాప్రభ) :** 'అమరావతి రాజధానికి మళ్లీ ప్రాణప్రతిష్ఠ చేశాం. వారసత్వంగా వచ్చిన భూములను భవిష్యత్ తరాల కోసం ఇచ్చేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు, అమరావతి నిర్మాణం కోసం నేను ఒక్క పిలుపిస్తే 34,241 ఎకరాలను 29,881 మంది రైతులు ఇచ్చారు. ప్రపంచంలోనే నెంబర్ వన్ ల్యాండ్ పూలింగ్ చేసిన ఘనత మనదే. రాష్ట్రం కోసం రైతులు భూములు ఇస్తే, గడిచిన ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులు పెట్టింది. రాణీరుద్రమ దేవిలా మహిళలు పోరాడారు. మీరు పడ్డ కష్టాలు చూశాను. నేను కూడా జోలె పట్టి మీ కోసం పోరాడాను. అమరావతి రైతులను గత ప్రభుత్వం అడుగడుగునా అణగదొక్కింది. న్యాయస్థానం నుంచి దేవస్థానం కార్యక్రమం చేపడితే అన్నం తిన్నివ్వలేదు. అడగడుగునా వేధించారు. ఈ పవిత్రమైన పుణ్యభూమిని శక్తి కాపాడింది. నాడు సాక్షాత్తు ప్రధాన మంత్రితో శంకుస్థాపన చేశాం. అన్ని దేవాలయాల నుంచి పవిత్ర జలాలు, మట్టి తెచ్చి ఇక్కడ శంకుస్థాపన చేసి పునీతం చేశాం. ఎంతమంది రాక్షసులు వచ్చినా అమరావతిని కాపాడిన చరిత్ర రైతులదే' అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతి రాజధానిలో నిర్మాణ పనులు ముఖ్యమంత్రి శనివారం పున:ప్రారంభించారు. రాయపూడి వద్ద జీ ప్లస్ 7 విధానంలో నిర్మించ తలపెట్టిన సీఆర్డీయే కార్యాలయం గత ప్రభుత్వంలో నిలిచిపోయింది. దాని నిర్మాణ పూర్తి చేసేందుకు పనులు ప్రారంభించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ...

**ఆర్థిక రాజధానిగా విశాఖ...కర్నూలులో హైకోర్ట్ బెంచ్..** రాష్ట్ర విభజన సమయంలో కనీసం మనకు రాజధాని కూడా లేదు. ఈ ఆఫీస్ ను సెక్రటేరియట్ గా భావించి పని చేశాం. కొత్తం రాష్ట్రం అనేక సమస్యలు ఉన్నాయి...16 శాతం లోటు బడ్జెట్ తో పాలన ప్రారంభించాం. ఉద్యోగులను కూడా హైదరాబాద్ నుండి రెండేళ్లలోనే అమరావతికి తీసుకొచ్చాం. రాళ్లు రప్పలున్న హైదరాబాద్ ప్రాంతంలో సైబరాబాద్ నగరాన్ని నిర్మించాం. దేశంలోనే నెంబర్ సిటీగా హైదరాబాద్ ను తీర్చిదిద్దాం. ఎవరూ ఊహించని రోజుల్లోనే 8 లైన్ల ఔటర్ రింగ్ రోడ్ నిర్మించాం. శంషాబాద్ ఎయిర్ పోర్టుకు 5 వేల ఎకరాలు ఇస్తామంటే విమర్శించారు. ఈనాటి కోసం కాదు భవిష్యత్ కోసమని ఆలోచించాం. ఇప్పుడు అమరావతిలో రూ.160 కోట్లతో జీ ప్లస్ 7 భవనం నిర్మిస్తున్నాం. 121వ రోజున ఈ భవనాన్ని ప్రారంబిస్తాం. అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తాం. రాష్ట్రానికి మధ్యలో ఉండే ప్రాంతం.. అమరావతి. ఒక రాష్ట్రం, ఒక రాజధాని అని... రాష్ట్రంలో ప్రతిచోటా చెప్పా. విశాఖను ఆర్థిక రాజధానిగా చేస్తామని చెప్పాను. అమరావతే రాజధాని అని విశాఖ, కర్నూలు వాసులతో ఒప్పించాను. కర్నూలులో హైకోర్టు బెంచ్, పరిశ్రమలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తాం. ఇటీవల మేం మళ్లీ అధికారంలోకి వచ్చేసరికి అప్పులు తప్ప ఏమీ కనిపించలేదు. మీ పిల్లల భవిష్యత్ బాగుండాలి. రైతులకు కౌలు పెండింగ్ నిధులు 170 కోట్లు ఇచ్చాం...రూ.225 కోట్లు త్వరలో ఇస్తాం. భూమిలేని వ్యవసాయ కూలీలకు పెన్షన్ అందిస్తున్నాం.' అని అన్నారు.

# ఉద్యోగుల జీపీఎఫ్, సరెండర్ లీవ్ వంటి పెండింగ్ బకాయిలు చెల్లించండి

- పీఆర్సీ కమిషన్ తక్షణమే నియమించాలి.
- ఎన్జీవో నేత ఎ. విద్యాసాగర్.





**విజయవాడ,అక్టోబరు 19 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని, గత ఐదు సంవత్సరాలుగా చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను చెల్లించుటకు తగిన చర్యలు తీసుకోనేల ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ తెలిపారు. రాష్ట్ర ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జేఏసీ/ఎన్జీజివో సంఘ పిలుపుమేరకు వరద బాధితుల సహాయార్థం 120 కోట్ల రూపాయల పైగా ముఖ్యమంత్రి సహాయ నిధికి ఒకరోజు వేతనాన్ని విరాళంగా అందించిన ప్రతి ఉద్యోగిని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ విజయవాడ నగర శాఖ కార్యవర్గ సమావేశం శనివారం ఎన్జీవో హోమ్ నందు నగర అధ్యక్షుడు సిహెచ్ వి ఆర్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాటు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పెడచెవిన పెట్టడంతో పాటు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చడంలో పూర్తి అలసత్వాన్ని ప్రదర్శించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆరు విడతల కరువు భత్యం బకాయిలు, పీఆర్సీ ఎరియర్స్ ను చెల్లించక పోగా ఉద్యోగుల జిపిఫ్, ఎపిజిఎల్ఐ ఖాతాలలో దాచుకున్న సొమ్ము నుండి రుణాలను మంజూరు చేయడం పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన సొమ్మును చెల్లించడంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని చూపడంతో ఉద్యోగులు అసహనానికి గురయ్యారన్నారు. గత మూడు సంవత్సరాలుగా సరెండర్ లీవ్ చెల్లింపులు జరగలేదన్నారు. గత ప్రభుత్వం దాదాపు 20 వేల కోట్ల రూపాయలకు పైగా ఉద్యోగుల బకాయిలను పెండింగ్ లో పెట్టిందన్నారు. పీ ఆర్ సి, డిఏ బకాయిలు, సిపిఎస్ రద్దు పై ఉద్యమం చేస్తున్న ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లపై నాలుగు వేల కేసులను బనాయించిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ఆ కేసులన్నిటిని రివ్యూ చేసి ఎత్తివేస్తామని అసెంబ్లీలో ప్రకటించారని తెలియజేశారు. ఉద్యోగులు తాము దాచుకున్న జిపిఎఫ్ ఏపీజిఎల్ఐ ఖాతాలో నుంచి రుణాలు మంజూరు కాక పెట్టుకున్న బిల్లులు పరిష్కారం గాక ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని, వీటిని నూతన ప్రభుత్వం దృష్టికి తీసుకు వస్తామని తెలిపారు. ఉద్యోగుల ఆకాంక్ష మేరకు ఏర్పడిన నూతన ప్రభుత్వం ఉద్యోగుల పట్ల స్నేహపూర్వక వాతావరణం ప్రదర్శిస్తుందన్నారు. గత ఐదు సంవత్సరాల పాటు జీతాలు, పెన్షన్ల చెల్లింపుల్లో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నారన్నారు. ప్రస్తుత నూతన ప్రభుత్వం ఒకటో తారీకునే జీతాలు, పెన్షన్లు చెల్లింపు చేయడం హర్షణీయమన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర నాయకత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిల గురించి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. సాధ్యమైనంత త్వరలో ఉద్యోగుల బకాయిలను చెల్లించేలా కృషి చేస్తామన్నారు. పీఆర్సీ కమిటీకి కమిషన్ ను నియమించి నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. నివేదిక సమర్పించేలోపు ఉద్యోగులకు మధ్యంతర భృతిని చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామన్నారు. ప్రభుత్వం ప్రజలకు పారదర్శకమైన పాలన అందించడంలో ఉద్యోగులు మరింత సహకరించి రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యులు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ లో ఉద్యోగుల సభ్యత్వ నమోదు ఉద్యోగ సమాచారం చందాదారులను చేర్పించడం వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని విద్యాసాగర్ కార్యవర్గ సభ్యులకు సూచించారు. నగర శాఖ అధ్యక్షుడు సిహెచ్ వి ఆర్ ప్రసాద్ మాట్లాడుతూ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ లో విజయవాడ నగర శాఖకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. జిల్లా రాష్ట్ర సంఘ నాయకుల ఆదేశాలు సూచనలను ఎప్పటికప్పుడు అమలు చేయడంలోను ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారంలోను నగర శాఖ తనదైన ముద్ర వేసుకుందన్నారు. ఉద్యోగుల సభ్యత్వ నమోదుపై ఇటీవల ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం జరిగిందని నగరంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులను ప్రత్యక్షంగా కలిసి సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది దాదాపు ఐదు వందల మందికి పైగా సభ్యత్వం పొందడం జరిగిందని వివరించారు. నగర శాఖలో పదోన్నతి వలన ఖాళీ అయిన కార్యదర్శి పదవికి కో ఆప్షన్ నిర్వహించి ఐటిఐ కళాశాలకు చెందిన ఇ. సాగర్ కార్యదర్శి పదవికి ఎంపికైనట్లు సివిఆర్ ప్రసాద్ తెలిపారు. సమావేశంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డి. సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు పి. రమేష్, బి. సతీష్ కుమార్, ఐ టి ఐ ఉద్యోగులసంఘం రాష్ట్ర అధ్యక్షులు పి. రమేష్ మాజీ అధ్యక్షులు ధర్మేంద్ర నగర కార్యవర్గ సభ్యులు షేక్. నాజీరుద్దీన్, డీఎస్ఎన్ శ్రీనివాసరావు, బి. రాజశేఖర్, వివి ప్రసాద్, బి. మధుసూదనరావు, డి. రాజచౌదరి, ఖాసీం సాహెబ్, ఎం. శ్రీనివాసరావు, కెఆర్ఎస్ గణేష్, పి. శ్రీనివాసరావు, జి. వరప్రసాద్, కె. శివ శంకర్, నాగరాజు, ఎం. రాంబాబు వివిధ శాఖలకు చెందిన ఉద్యోగ సంఘ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**వలిగొండ అక్టోబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి):**పట్టణానికి చెందిన గుంజ చిన్న నరసింహ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకుడు ఐటిపాముల రవీంద్ర పరామర్శించి వారికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రచ్చ శ్రీను,రాచమల్ల తిరుపతయ్య, గొలుసుల దుర్గ,పిట్టల శంకర్,నాగేల్లి కృష్ణ,గొలుసుల కనకయ్య,గుంజ మహేష్,వరికుప్పల మురళి తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన





**శేరిలింగంపల్లి,అక్టోబర్ 19 (వార్తాప్రభ):**మాదాపూర్ లోని శిల్పారామం లో చిన్మయి నృత్యాలయా శ్రీదేవి ముంగర శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మామవతు శ్రీ సరస్వతి,గిరిజ కళ్యాణం, అమృత వర్షిణి,వారాహి, వాసవి కన్యకా,గురు అష్టకం, అయిగినందిని మొదలైన అంశాలను అనూష,హరిణి, సాయి నిత్య,శ్రావ్య,అన్వి,దీప్త, జాన్వీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఘనంగా సీనియర్ నాయకులు చెరుకూరి మహేష్ పుట్టినరోజు వేడుకలు



**కూకట్ పల్లి,అక్టోబర్19(వార్తప్రభ):** కూకట్ పల్లి కి చెందిన సీనియర్ నాయకులు చెరుకూరి మహేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు శనివారం కూకట్పల్లిలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మహేష్ కుమార్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు నీ మర్యాదపూర్వకంగా కలిసి ఆయన వద్ద ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు శాలువా కప్పి మహేష్ కుమార్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# జనరంజకంగా పాలన అందిస్తున్న సీఎం చంద్రబాబు

## జగన్ పరిపాలనకు అర్హుడు కాదు

## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):–** మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు ఏమాత్రం అర్హుడు కాదని, కేవలం అప్పులు తీసుకువచ్చి బటన్ నొక్కడం మాత్రమే అతనికి తెలుసని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు విమర్శించారు. ఇబ్రహీంపట్నం మండలం దాములూరు గ్రామంలో కృష్ణప్రసాదు మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఏపీకి పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి జరుగుతుందన్నారు. సీఎం చంద్రబాబు టీడీపీ ప్రజాప్రతినిధుల సమావేశంలో ఏపీ రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి, సంక్షేమ పథకాల అమలుపై సుదీర్ఘమైన చర్చలు జరిపి అందరికి వివరణ ఇచ్చారని వెల్లడించారు. ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా స్వచ్ఛమైన పరిపాలనందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. గత ప్రభుత్వ పాలనలో అప్పటి సీఎం జగన్ కేవలం 15 నిమిషాల మాత్రమే ఎమ్మెల్యేల సమావేశంలో ప్రసంగించి వెళ్లిపోయేవారన్నారు. కానీ సీఎం చంద్రబాబు ఎంతో ఓపిగ్గా దాదాపు 7 గంటల సమయం పాటు అందరితో మాట్లాడారన్నారు. జి.కొండూరు నుంచి దుగ్గిరాలపాడు వరకు రహదారి అభివృద్ధి పనులు, కందులపాడు నుంచి నాగులూరు వరకు విస్తరణతో కూడిన రహదారి అభివృద్ధి పనులను కూడా అతి త్వరలో ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఆగిన అభివృద్ధి పనులన్నిటిని పూర్తి చేస్తామన్నారు. వరద విపత్తు సాయం బాధితు కుటుంబాలు అందరికీ విడుదల చేశామన్నారు. రైతులకు కూడా పంట నష్టపరిహారం చెల్లించినట్లు వెల్లడించారు. నెల రోజుల వ్యవధిలోనే వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకున్నట్లు పేర్కొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తెలంగాణ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్



**హైదరాబాద్, అక్టోబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**బలగం సినిమా ఫేమ్ కొమురమ్మ కు లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అందజేశారు. కొద్ది రోజుల క్రితం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య స్మారక అవార్డు సభలో పాల్గొన్న రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ బలగం ఫేమ్ కొమురమ్మ, మొగిలయ్య ల ఆర్థిక పరిస్థితికి చలించి తన నెల జీతం నుండి లక్ష రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు మినిస్టర్ క్వార్టర్స్ లోని తన అధికార నివాసంలో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ , మంత్రి పొన్నం ప్రభాకర్ సోదరుడు పొన్నం రవిచంద్ర తో కలిసి కొమురమ్మ కి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కొమురమ్మ తనకి పెన్షన్ ఇప్పించాలని కోరగా సంభందిత మంత్రి జూపల్లి కృష్ణారావు తో మాట్లాడి ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తమ పరిస్థితి కి చలించి ఇచ్చిన మాట ప్రకారం లక్ష రూపాయల చెక్కు ను అందచేసిన సభాపతి ప్రసాద్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపిన కొమురమ్మ, తన భర్త మొగిలయ్యకు మెరుగైన వైద్య చికిత్సకు కోసం ఈ డబ్బులు ఉపయేగిస్తానని తెలిపారు.

# పారిశుద్ధ కార్మికులకు నిత్యవసరాలు పంపిణీ చేసిన వాలా హరీష్ రావు బృందం



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 19 (వార్తాప్రభ):**మానవసేవే మాధవసేవ అన్న నినాదం స్ఫూర్తి మేరకు జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన హఫీస్ పెట్ డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు వాలా హరీష్ రావు ఆధ్వర్యంలో శనివారం మదీనాగూడ రామకృష్ణ నగర్ సర్కిల్ నందు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వాల హరీష్ రావు జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు నిత్యవసర సరుకుల కిట్టును పంపిణీ కార్యక్రమం చేపట్టి తన దాతృత్వాన్ని



చాటుకున్నారు. ఈ సందర్భంగా వాల హరీష్ రావు మాట్లాడుతూ నిత్యము పరిసరాల పరిశుభ్రతతో పాటు మన ఆరోగ్య భద్రత విషయంలో పాటుపడుతున్నా పరిశుద్ధ కార్మికులను గౌరవించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికుల నిత్యావసరాలు కిట్టు పంపిణీ సహదాతలు షేక్ మీరావలి రసూల్,బాబు మోహన్ మల్లేష్,ఉమామహేశ్వరరావు,కృష్ణారావు,విష్ణు రెడ్డి,లక్ష్మణ్ నాయుడు,భాను ప్రకాష్,రాము,గణేష్ రెడ్డి,మల్లేష్ యాదవ్,రంగారావు,ఆనందరావు,వీరభద్ర రావు,కేశవరావు,కాలనీ సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు

# "కనకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు"



**అడ్డగూడూరు: అక్టోబర్ 19 (వార్త ప్రభ)** అడ్డగూడూర్ మండలంలోని చిర్రగూడూరు గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మరణించిన శ్రీరాముల కనకయ్య దశదిన కర్మలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ పంపిన 10,000 రూపాయలు అర్థిక సహాయం మండల పార్టీ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య, శ్రీరాముల అయోధ్య , చిప్పలపెల్లి మహేంద్రనాద్, చెడే సలీం బి ఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీరాముల నరసయ్య, మేకల జగన్, చిప్పలపెల్లి నరేందర్, చేగొని సోమయ్య, నాయకులు కార్యకర్తలు కుటుబం సబ్యులు పాల్గొన్నారు.

# చార్మినార్ ఘనంగా రాజీవ్ గాంధీ 34వ సద్భావన యాత్ర

- కొప్పిశెట్టి నిరంజన్ కుమారుడు కొప్పిశెట్టి రాఘవేందర్ సభ్యుల ఆధ్వర్యంలో రాజీవ్ సద్భవన్ యాత్ర
- కూకట్ పల్లి కాంగ్రెస్ కార్యకర్తలతో తరలివెల్లి పాల్గొన్న శేరి సతీష్ రెడ్డి

**కూకట్ పల్లి,అక్టోబర్19(వార్తప్రభ):**చార్మినార్ వద్ద శనివారం ఘనంగా రాజీవ్ గాంధీ 34వ సద్భావన యాత్ర జరిగింది. కొప్పిశెట్టి నిరంజన్ కుమారుడు కొప్పిశెట్టి రాఘవేందర్ సభ్యుల ఆధ్వర్యంలో రాజీవ్ సద్భవన్ యాత్ర నిర్వహించగా కూకట్పల్లి కాంగ్రెస్ కార్యకర్తలతో శేరి సతీష్ రెడ్డి పెద్ద ఎత్తున తరలి వెల్లి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు హాజరైనారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గీతారెడ్డి దంపతులకు రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులుమహేష్ కుమార్ గౌడ్ శాలువాతో సత్కరించి మెమెంటో బహుకరించినారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరియు ముఖ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కూకట్పల్లి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి తో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవరావు సునీల్ యాదవ్ ప్రవీణ్ కుమార్ ఫణింద్ర కుమార్ లక్ష్మీనారాయణ మొయిజ్ నితీష్ గౌడ్ రామకృష్ణారెడ్డి బాబురావు శేషగిరి నాయుడు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీను ఆత్మహత్యకు పాల్పడి చనిపోవడం దురదృష్టకరం

- బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి
- పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి



**పాలకుర్తి అక్టోబర్ 19 (వార్తా ప్రభ)** పాలకుర్తి మండలం కొండాపురం గ్రామ శివారు మేకల తండాకు చెందిన లాకవత్ శ్రీను కుటుంబ కలహాలతో శుక్రవారం పాలకుర్తి పోలీస్ స్టేషన్లో పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ కీ తరలించగా చికిత్స పొందుతూ దురదృష్ట వశత్తు ఈరోజు ఉదయం మరణించారు, ఈ విషయం తెలుసుకున్న స్థానిక శాసన శాసన సభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీరెడ్డి శనివారం వరంగల్ మార్చురీ లో ఉన్న భౌతికాయాన్ని, సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి , ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరణించిన వ్యక్తి కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ లకవత్ శీను ఆత్మహత్యయత్నానికి పాల్పడం చాలా బాధాకరం అని, ఆత్మహత్యకు కారకులు ఎవరు అనే విషయాలు తెలియవలసి ఉందని, కారకులు ఎవరైనా ఉపేక్షించేది లేదని, చట్టసంబద్ధమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని తక్షణమే వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా కి ఫోన్ చేసి జరిగిన సంఘటనపై ఆరా తీసి బాధితులకు న్యాయం చెయ్యాలని కోరడం జరిగింది.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# "లైన్మెన్లుగాబాధ్యతలుస్వీకరించిన విద్యుత్ఉద్యోగులు"

## పలువురిని సన్మానించిన విద్యుత్తు ఉద్యోగులు






**అడ్డగూడూరు: అక్టోబర్ 19( వార్తప్రభ)** యాదాద్రి భువనగిరి జిల్లా: అడ్డగూడూరు మండలంలో పలువురు లైన్మెన్లు నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. అడ్డగూడూరు లైన్మెన్ గా ఎస్.కె ఖాజా,గట్టుసింగారం, మానాయకుంట గ్రామాల లైన్మెన్ గా ఉపేంద్ర చారి, చౌళ్ల రామారం లైన్మెన్ గా సురేందర్ రెడ్డి లు శనివారం బాధ్యతలు స్వీకరించారు . ఈ సందర్భంగా లైన్మెన్లుగా బాధ్యతలు స్వీకరించిన పలువురు మాట్లాడుతూ.. ఉన్నతాఅధికారుల సూచనలతో మండల అధికారుల సమన్వయంతో గ్రామ ప్రజల సహకారంతో విద్యుత్తు అంతరాయం లేకుండా మా వంతు సేవలు అందించడానికి ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. అనంతరం పలువురు విద్యుత్తు ఉద్యోగులు లైన్మెన్లుగా బాధ్యతలు స్వీకరించిన ఉపేంద్ర చారి, ఎస్కే ఖాజా, సురేందర్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు ఏఈ ఉమా, విద్యుత్తు ఉద్యోగులు నాగులపల్లి లక్ష్మణ్, మారిశెట్టి అశోక్, తుప్పతి బీరప్ప, నూకల నరసింహా, సురేందర్, మురళి, సుదర్శన్, వెంకన్న, రామాచారి, తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట సిఐ నరసింహా కు శుభాకాంక్షలు తెలిపిన నారాయణ.



**కూకట్ వల్లి,అక్టోబర్19(వార్త ప్రభ):**జగద్గిరిగుట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సిఐ కే. నరసింహ ను శుక్రవారం గాజులరామారం బిల్ కలెక్టర్ నారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాలలో నేర నివారణ పైన ప్రత్యేక దృష్టి సారించాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. దీనిపైన సానుకూలంగా స్పందించిన సీఐ నరసింహ లా అండ్ ఆర్డర్ విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని తప్పు చేసిన వారు ఎంతటి వారినైనా చట్ట ప్రకారంగా వారి పైన చర్యలు తీసుకుంటామని తెలిపినట్లు ఆయన వెల్లడించారు.

# ఆకాశంలో కనువిందు చేసిన ఇంద్రధనస్సు



**వలిగొండ:అక్టోబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**అప్పుడప్పుడూ వర్షం పడిన తర్వాత ఆకాశంలో ఓ అద్భుతం దర్శనం ఇస్తుంది. అది ఏంటో కాదు ఇంద్రధనస్సు. వలిగొండ మండల కేంద్రంలోని శనివారం సాయంత్రం వర్షం పడిన తర్వాత ఆకాశంలో ఇంద్రధనస్సును చూడటం ఒక ప్రత్యేకమైన అనుభూతిని కలిగించింది. ప్రకృతితో మనిషికి ఉన్న సంబంధాన్ని మరింత దృఢంగా మార్చే ప్రకృతిలోని కొన్ని అద్భుతాలలో ఇది ఒకటి. ఈ దృశ్యం ఎంతో అందమైని. అయితే ఈ ఇంద్రధనస్సు ఎప్పుడు కనిపించినా పూర్తిగా గుండ్రంగా కాకుండా సగమే కనిపిస్తాయి.

# మాజీ సర్పంచిని పరామర్శించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**మందమర్రి అక్టోబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**మందమర్రి మండలం సారంగాపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కమల్ మనోహర్ రావు ను శనివారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. కమల మనోహర్ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆయన నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితులను అడిగితెలుసుకున్నారు. ఆసంపల్లి రాజయ్య,ఎగుడ రాయమల్లు,ఎండి మోబిద్, బండి సదానందం,గుడ్ల రమేష్,దుర్గం నరేష్, జావేద్ ఖాన్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## జమిలీ చర్చల వేళ బాబు బిగ్ ఆఫర్... మోడీ, పవన్ సిద్ధమేనా?

ఈ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఏపీలో బీజేపీ, జనసేనతో కలిసిన టీడీపీ కూటమి సూపర్ విక్టరీ సాధించిన సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేని స్థాయిలో సీట్లు దక్కించుకుంది. అయితే... ఈ సమయంలో జమిలీ ఎన్నికల దిశగా కేంద్రం అడుగులు వేస్తోందనే చర్చ తెరపైకి వచ్చింది. ఈ సమయంలో చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు!అవును... హర్యానా ఎన్నికల్లో ఘన విజయం.. జమ్మూకశ్మీర్ లో పెరిగిన బలం నేపథ్యంలో కేంద్రంలోని ఎన్డీయే సర్కార్.. జమిలీ ఎన్నికల దిశగా అడుగులు వేస్తోంది! ఇటీవల చంద్రబాబు సైతం జమిలీ ఎన్నికలకు మద్దతు ప్రకటించారు. దేశంలో ఒకేసారి ఎన్నికలు జరిగిపోతే.. అభివృద్ధికి ఆటంకం ఉండదని అన్నారు. దీంతో.. త్వరలో జమిలీ ఎన్నికలు అనే చర్చ బలపడింది. ఈ నేపథ్యంలో.. తాజాగా జరిగిన ఎన్డీయే సమావేశం తర్వాత పార్టీ నేతలతో సమావేశమైన చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా.. వచ్చే ఎన్నికల కోసం నేతలంతా సమాయత్తమవ్వాలని సూచించారు! ఇదే సమయంలో... కూటమిలోని మూడు పార్టీల పొత్తులపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు ఇవి హాట్ టాపిక్ గా మారాయి. అవును... సార్వత్రిక ఎన్నికలు జరిగి నాలున్నర నెలలు మాత్రమే అయిన నేపథ్యంలో.. జమిలీ ఎన్నికల చర్చ వేళ.. చంద్రబాబు రానున్న ఎన్నికలకోసం నేతలను సమాయత్తం చేసే పనులకు పూనుకున్నారని అంటున్నారు. ఈ సమయంలో... కూటమి ఐక్యత గురించి ప్రస్తావించిన ఆయన.. మూడు పార్టీల కేడర్ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. కూటమిలో మూడు పార్టీల పొత్తు కొనసాగాలని ఈ సందర్భంగా చంద్రబాబు ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లోనూ కలిసే వెళ్లాలంటూ చంద్రబాబు ప్రతిపాదించారు. ఇదే సమయంలో... మిత్రపక్షాలను కలుపుకొని వెళ్లాలంటూ పార్టీ నేతలకు సూచించారు. కూటమిగా ఉంటేనే బలం ఉంటుందని తేల్చి చెప్పారు!ఆ సంగతి అలా ఉంటే... కూటమి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్.. బాబు కేబినెట్ లో పలుశాఖలకు మంత్రిగానూ ఉన్నారు. ఇదే క్రమంలో... పరిపాలనా వ్యవహారాల్లో చంద్రబాబే తనకు స్ఫూర్తి, ఆదర్శం అని చెబుతున్నారు. దీంతో... రానున్న ఎన్నికల్లోనూ ఏపీలో కూటమిగానే పోటీ చేసే అవకాశాలున్నాయని అంటున్నారు. ఏది ఏమైనా... రానున్న ఎన్నికల్లోనూ కలిసే ముందుకు వెళ్లాలంటూ చంద్రబాబు ఇచ్చింది ఏపీలో జనసేన, బీజేపీలకు బిగ్ ఆఫరే అని అంటున్నారు పరిశీలకులు! బాబు ఇచ్చిన ఆఫర్ ను బ్లైండ్ గా ఫాలో అయిపోతే చాలని కార్యకర్తలు చెబుతున్నారని అంటున్నారు!

## వీధివిక్రయదారులకు ఆర్థిక సహాయం అందించాలి

చిరు వ్యాపారుల,వీధివిక్రయదారుల మహిళలకు చీరలు పంపిణీ – జి. కోటేశ్వరరావు





**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత నెలలో విచ్చేసిన బుడమేరు ముంపు వలన నష్టపోయిన వీధి విక్రయదారులకు ఆర్థిక సహాయం అందించవలసినదిగా ప్రభుత్వాన్ని సిపిఐ నగర కార్యదర్శి జి. కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వన్ టౌన్ లెనిన్ భవన్ లో వరదల్లో నష్టపోయిన చిరు వ్యాపారం చేసుకునే మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగరంలో 32 డివిజన్లు జలదిగ్బంధంలో ఉన్న విషయం అందరికీ తెలిసినదే. ఈ ప్రాంతాలలో చిరు వ్యాపారాలు చేస్తున్న వీధివిక్రయదారులకు తీవ్రమైన నష్టం వాటిల్లింది వారి తోపుడు బండ్లు తో పాటు అప్పటికే కొనుగోలు చేసిన కూరగాయలు పండ్లు ,పువ్వులు, మరియు ఇతర పచ్చి సరుకులు పాడైపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లటమే కాకుండా ఆ కాలంలో పనులు లేకపోవడంతో మరింత ఆర్థిక ఇబ్బందులకు లోనయ్యారని వీరికి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవలసిన రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించవలసినదిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో హుదుత్ తుఫాను వచ్చిన సందర్భము లో విశాఖపట్నంలోని చిరు వ్యాపారులకు నాటి చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం ప్రతి ఒక్కరికి పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించటం జరిగిందని గుర్తు చేశారు, అదే విధంగా నేడు విజయవాడ నగరంలో బుడమేరు ముంపులో కూరుకుపోయి నష్టపోయిన చిరు వ్యాపారులను కూడా ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇప్పటికే ప్రకటించారు. వారు ఇచ్చిన మాట మేరకు తక్షణమే వీధివిక్రయదారులకు ఆర్థిక సహాయం అందించి సహాయం చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే నగరంలో సుమారు 5000 మంది వీధి విక్రయదారులు నగరపాలక సంస్థకు అర్జీలు పెట్టుకోవటం అయినది, వారికి వెంటనే ఎన్యూమరేషన్ చేసి ఆర్థిక సహాయం అందించవలసిందిగా నగరపాలక సంస్థ కమిషనర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి మూలి సాంబశివరావు, వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు , హాకర్స్ యూనియన్ నగర అధ్యక్షుడు కొట్టు రమణారావు, కోశాధికారి కొరికాని నీలం నాయుడు, ఏఐటీయూసీ నాయకులు తాడి పైడయ్య ,సిహెచ్. ఎల్ .వి .పి. మారుతిరావు, మహిళా సమాఖ్య నగర కార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ నాయకులు ఎక్కిలి కృష్ణ, మల్లేశ్వరిలు పాల్గొన్నారు.

## ఎం ఆర్ సి గ్రాంట్స్ మంజూరు పట్ల ఎంఈఓ -1 అసోసియేషన్ హర్షం

■ విద్యాశాఖ మంత్రికి కృతజ్ఞతలు

**విజయవాడ, అక్టోబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్రవ్యాప్తంగా ఎంఈఓ కార్యాలయాల నిర్వహణ కొరకు మండల రిసోర్స్ కేంద్రాలకు రూ. 8.82 కోట్లు నిధులు విడుదల చేస్తున్నట్లు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించడం పట్ల ఎంఈవో 1-అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడుసామల సింహాచలం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రవి నాయక్ శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.గత మూడేళ్లుగా ఎంఈఓ కార్యాలయాల నిర్వహణ నిధులు మంజూరు కాకపోవడంతో ఎంఈఓ లు ఇబ్బందులు పడుతున్నారని ఎంఈవో -1 అసోసియేషన్ పక్షాన ఇటీవల విద్యా శాఖ మంత్రి కి ప్రాతినిధ్యం చేయడంతో మంత్రి ప్రత్యేక చొరవ తీసుకుని ఎం ఆర్ సీ నిర్వహణా నిధులు 50 శాతం విడుదల చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల కృతజ్ఞతలు తెలియచేస్తున్నామన్నారు. అదేవిధంగా పాఠశాల నిర్వహణ గ్రాంట్లు కూడా విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఇదే సందర్భంగా ఎంఈవో లు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపైన, విద్యా వ్యవస్థలో తీసుకు రావల్సిన సంస్కరణల పైన త్వరలోనే విద్యాశాఖ మంత్రిని కలిసి వివరిస్తామని రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం పేర్కొన్నారు.

## వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలి.

■ దువ్వూరు బైపాస్ పై బారికెట్లు ఏర్పాటు చేసిన ఎస్ఐ రాజేష్




**సంగం, అక్టోబర్ 19 (వార్తప్రభ):** శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా సంగం మండలంలోని దువ్వూరు వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు బారికెట్లు లు ఏర్పాటుచేసి రేడియం స్టిక్కర్లను అంటించిన ఎస్సై రాజేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, బ్లాక్ స్పాట్ లుగా ఉన్న ప్రాంతాలలో వాహనదారులు పరిమిత వేగం తో వెళ్లాలని అలాగే వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను పాటించి తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## కోర్టులో ఉద్యోగాల పేరుతో రూ.1.10 కోట్లకు టోకరా

❐ న్యాయం కోసం బాధిత మహిళల ఆవేదన ❐ విలేకరుల సమావేశంలో కన్నీటి పర్యంతమైన బాధిత మహిళలు






**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా కోర్టులో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేసి 11మంది నుండి ఒక కోటి పది లక్షల రూపాయలు వసూలు చేసిన ముగ్గురు మోసగాళ్ల నుండి తిరిగి తమ డబ్బులను ఇప్పించాలని బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం 40వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పి.వి .చిన్న సుబ్బయ్య కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితులు జె .విజయ కుమారి, జె. రామలక్ష్మి, ఎల్. నిర్మలాదేవి, జె. వెంకటరమణ తదితరులు మాట్లాడుతూ తమను ఏ విధంగా ఉద్యోగాల పేరుతో మోసం చేశారో వివరించారు. తాము దారుణంగా మోసపోయామని కన్నీటి పర్యంతమైయ్యారు. విజయవాడ విద్యాధరపురం నకు చెందిన న్యాయవాది టి. వెంకటరమణ, అతని సహాయకుడు కిషోర్, వైయస్సార్ కాలనీకి చెందిన వైసీపీ నాయకుడు షేక్ అహ్మద్ అనే వ్యక్తి కలసి తమ వద్ద నుంచి ఒక కోటి పది లక్షల రూపాయలను వసూలు చేశారని బాధితులు చెప్పారు. మీకు కోర్టులో సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు వస్తున్నాయని చెబుతూ నకిలీ పత్రాలను చూపించే వారని చెప్పారు. గత మూడు సంవత్సరాల క్రితం తాము మోసగాళ్ల మాటలు నమ్మి వారికి డబ్బులు చెల్లించినట్లు చెప్పారు. తాము మోసపోయామన్న విషయాన్ని గ్రహించి తమ డబ్బుల కోసం తాము గట్టిగా ప్రశ్నిస్తే మీ అంతు చూస్తామని హెచ్చరికలు చేశారని అన్నారు. అలాగే మరికొంతమంది నుంచి మీకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తాము, తక్కువ రేటుకి భూములు ఇప్పిస్తాము, చేపల చెరువులు ఇప్పిస్తాము అని మాయమాటలు చెప్పి లక్షల రూపాయలు వసూలు చేశారని వాపోయారు. ఇప్పుడు ప్రభుత్వం మారిపోయింది తామేమి చేయలేము అని చెబుతూ డబ్బులు తిరిగి ఇచ్చేది లేదంటున్నారని వాపోయారు. తమ డబ్బులు విషయమై పలుమార్లు అడిగినా తమను బెదిరిస్తూ మాట్లాడటంతో తాము భయపడి తాము ఈ విషయమై స్థానిక తెలుగుదేశం నాయకుల సహకారంతో భవానిపురం పోలీస్ స్టేషన్ లో శుక్రవారం సాయంత్రం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తమకు న్యాయం చేయాలని వారు కోరారు. తెలుగుదేశం 40 డివిజన్ అధ్యక్షులు చిన్న సుబ్బయ్య, 38 వ డివిజన్ అధ్యక్షురాలు పితాని పద్మ, టిడిపి నాయకులు సురభి బాలు మాట్లాడుతూ బాధితులు తమ వద్దకు రావడంతో తాము జరిగిన విషయాన్ని ఆరా తీశామని చెప్పారు. ఈ విషయాన్ని తమ నాయకుల దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తామని చెప్పారు. బాధితులు ప్రస్తుతం భవానిపురంలో నివసిస్తున్నందున ఈ విషయాన్ని భవానిపురం పోలీస్ స్టేషన్ లో తెలియజేయడం జరిగిందన్నారు.

## పామూరు మండలంలోని నిమ్జ్ ప్రాంతంలో డిఫెన్స్ కారిడార్ ఏర్పాటుకు రిటైర్డ్ కల్నల్ జయరావుతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి అక్టోబర్ 19 వార్తా ప్రభ ప్రతినిధి**కనిగిరి నియోజకవర్గం పామూరు మండలంలోని నిమ్జ్ ప్రాంతంలో డిఫెన్స్ కారిడార్ ఏర్పాటుకు రిటైర్డ్ కల్నల్ జయరావుతో కలిసి శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పరిశీలించారు. ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో వెనుకబడిన కనిగిరి నియోజకవర్గంలో పామూరు ప్రాంతానికి అభివృద్ధే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని, ఈ ప్రాంతంలో వలసల నివారణకు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నామని, డిఫెన్స్ కారిడార్ ఏర్పాటుకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని రిటైర్డ్ కల్నల్ జయరావుతో శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి తెలిపారు. కందుకూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం రిటైర్డ్ కల్నల్ జయరావు, శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తో కలిసి క్యారిడార్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, ఇర్రి కోటిరెడ్డి, సయ్యద్ అమీర్ బాబు వారి వెంట ఉన్నారు.

## శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి అక్టోబర్ 19 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కందుకూరు మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం శనివారం ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని శనివారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి, స్వామివారి పట్టు వస్త్రంతో డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డిని, దివి శివరాం ను సత్కరించారు. ఉప్పలపాటి హరిబాబు, ఇర్రి కోటిరెడ్డి సయ్యద్ అమీర్ బాబు స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## సుజన చౌదరి ఔదార్యం కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) ఆదేశాలతో 47వ డివిజన్ పరిధిలోని కేఎల్ రావు నగర్ లో ఇటీవల గుండెపోటుతో మరణించిన తాడేపల్లి నారాయణ (42) కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. నిరుపేద అయినటువంటి తాడేపల్లి నారాయణ వృత్తిరీత్యా డ్రైవర్ గా పనిచేస్తూ,చిన్న వయసులోనే గుండెపోటుతో మరణించాడని వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని 47వ డివిజన్ జనసేన అధ్యక్షులు వేంపల్లి గౌరీ శంకర్ ఎమ్మెల్యే సుజన చౌదరి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే సాయం అందజేయాలని ఆదేశాలు జారీచేశారు. ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది శనివారం వారి కుటుంబానికి రూ పది వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని భార్య దుర్గ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి భరోసా కల్పించారు. ఎమ్మెల్యే సుజనాకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

## డ్రోన్ సమ్మిట్ లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించండి

❐ విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం, అక్టోబర్ 22,2024 న పునమిఘాట్, బబ్బురి గ్రౌండ్స్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న డ్రోన్ సమ్మిట్లో జరగబోవు డ్రోన్ షో ఏర్పాట్లను పరిశీలించారు.కృష్ణానది తీరంలో డ్రోన్ షో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలని, ప్రజారోగ్య విభాగాన్ని ఆదేశించారు. ఘాట్ల వద్ద ఉన్న రైలింగ్ లను సరి చూసుకోవాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు, మొక్కలు నాటే అవకాశం ఉన్న ప్రదేశాలలో మొక్కలను నాటి హరితాన్ని పెంచాలని హార్టికల్చర్ విభాగాన్ని ఆదేశించారు. ఈ పర్యటనలో చీఫ్ సిటీ ప్లానెర్ జి వి జి ఎస్ వి ప్రసాద్, చీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్చార్జ్ డాక్టర్ సురేష్ బాబు, సూపరిండెంటింగ్ ఇంజనీర్ (వర్క్స్) పి సత్యనారాయణ, జాయింట్ డైరెక్టర్ అమృత్ మరియు పి ఓ యూ సి డి ఇంచార్జ్ డాక్టర్ లత, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఎస్ఎన్ ప్రసాద్,ఇంజనీరింగ్ శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె పండుగ లో భాగంగా గ్రామాలలో సిసి రోడ్ల తో అభివృద్ధి ఆరంభం

❐ ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి అక్టోబర్ 19 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని విరాట్ నగర్ లో శనివారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల శంకుస్థాపన చేశారు. సంక్షేమం, అభివృద్ధి జరిగితేనే గ్రామాలు సస్యశ్యామలం అవుతాయని, నియోజకవర్గంలో అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని, అందులో భాగంగా పామూరు పట్టణానికి 5 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని డాక్టర్ ఉగ్ర నరసింహ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు మాజీ సర్పంచ్ డివి మనోహర్ ప్రసాద్, నొస్సం నాగేంద్ర చారి, ప్రకాశం జిల్లా ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షుడు ఆకు పాటి వెంకటేష్, ఉప్పలపాటి హరిబాబు, నరసింగు సాంబశివరావు, పువ్వాడి రామారావు, ఆర్ ఆర్ రఫీ, షేక్ ఖాజా రహమతుల్లా, కొంజేటి సుభాషిని, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలకు నీళ్లు ...న్యాయ పోరాటం చేస్తా



**విస్సన్నపేట అక్టోబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి )**స్థానిక మండలంలోని కొర్లమండ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా బదిలీ కానీ 22 ఏ పేదల భూములను నాటి ఎమ్మార్వో ఒకరు పేర్లు మార్చి పాసుబుక్కులు వేరే వారికి ఇచ్చారని కొర్లమండ టిడిపి నాయకులు శ్రీనివాసరావు నెక్కలపు ఆరోపించారు. దళిత మరియు ముస్లిం రెండు కుటుంబాలకు సంబంధించి రికార్డులు తారుమారు చేశారని వారికి న్యాయం చేసేందుకు త్వరలో రెవెన్యూ శాఖ మంత్రివర్యులు కలవనున్నట్లు ఆయన చెప్పారు.

## భూ సమస్యలపై తోపుగుంట అగ్రహారంలో గ్రామసభ



**కలువాయి అక్టోబర్ 19 (వార్తాప్రభ)** మండలంలోని తోపుగుంట అగ్రహారం గ్రామంలో భూసమస్యల శాశ్వత పరిష్కారానికి మండల రెవిన్యూ అధికారులు శనివారం గ్రామ సభ నిర్వహించారు. ఈ గ్రామసభ గత ప్రభుత్వ హయాంలో జగనన్న భూహక్కు - భూరక్ష ద్వారా రీసర్వే పూర్తి అయిన గ్రామాల నుండి ఇంకనూ భూసమస్యలు వస్తున్న నేపథ్యంలో ఈ గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తమ సమస్యలను అర్జీ ల ద్వారా తహసిల్దార్ కి సమర్పించారు. అదేవిధంగా తోపుగుంట అగ్రహారం స్మశాన వాటిక ఆక్రమణ కి గురైందని టిడిపి గ్రామ కమిటీ సభ్యులు గంగవరపు చంద్రమౌళి గుండపనేని హరిబాబు తహసిల్దార్ కి అర్జీ ఇచ్చారు. ప్రజల సమస్యలను త్వరలోనే పరిస్కరిస్తామని తహసిల్దార్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారి శ్యాంసుందర్ రాజు డిటి వెంకటేశ్వర్లు సర్వేయర్ నవీన్ వి ఆర్ ఓ అరుణ మరియు మండల టిడిపి నాయకులు చల్లా రఘురామిరెడ్డి గోనుగుంట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దర్గా సమీపంలో బ్రాందీ షాపును తొలగించండి

**అనుమసముద్రంపేట అక్టోబర్ 19 (వార్తాప్రభ)** మండలంలోని హసనాపురం గ్రామంలో బ్రాందీ షాపును దర్గాకు వెళ్లే దారిలో ఏర్పాటు చేశారని అక్కడనుండి బ్రాందీ షాపును తొలగించాలని హసనాపురం గ్రామ ముస్లిం సోదరులు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇటీవల హసనాపురం గ్రామానికి బ్రాందీ షాపు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. అయితే గ్రామంలోని కొండ పోరంబోకు దారిని కొంత స్థలాన్ని ఆక్రమించి బ్రాందీ షాపును ఏర్పాటు చేయడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే బ్రాందీ షాపు సమీపంలోనే బంగారమ్మ దేవర ఇంటి నివాసాల మధ్యలో దర్గాకు వెళ్లే దారిలోబ్రాందీ షాపును తొలగించాలని కోరుతున్నారు. గ్రామంలోని దర్గాకు భక్తులు మహిళలు వస్తుంటారని దారిలో బ్రాందీ షాపు ఏర్పాటు చేయడం తగదని పేర్కొన్నారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు స్పందించి బ్రాందీ షాపును అక్కడనుండి మరొక చోటకి మార్చాలని గ్రామస్తులు ముస్లిం సోదరులు కోరుతున్నారు.

## బిజెపి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కామినేని.




**కైకలూరు అక్టోబర్ 19 (వార్తా ప్రభ)** ఈరోజు మధ్యాహ్నం ఏలూరు జిల్లా బీజేపీ కార్యాలయం లో బీజేపీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యశాల 2024 కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర బీజేపీ జనరల్ సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కో - కన్వీనర్ శ్రీ సిద్ధార్థ నాద్ సింగ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామానుజనేయ చౌదరి తో కలిసి బిజెపి క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మరియు జిల్లా స్థాయి, మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు లంచ్ బ్యాగ్స్ పంపిణీ




**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):–** మండల పరిధిలోని కాచవరం పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లంచ్ బాక్స్ పంపిణీ చేశారు. ఉర్దూ ఉపాధ్యాయుడు మహమ్మద్ ఇర్ఫాన్ పాషా విజ్ఞప్తి మేరకు తెలంగాణ ర విశ్రాంత ఉద్యోగి హాజీ మహమ్మద్ ఖలీలుల్ రహేమాన్ విద్యార్థుల లంచ్ బ్యాగ్స్ అందించారు. మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ముఖ్య అతిథి గా హాజరై విద్యార్థుల కు బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రత్న శ్యాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగమల్లేశ్వరి, ఉపాధ్యాయులు భవాని, మూలపాడు పాఠశాల సముదాయము సిఆర్పి నాగేశ్వరరావు, ఎన్డీఏ మహాకూటమి నాయకులు,తదితరులు. పాల్గొన్నారు.

## జాతీయ సదస్సును విజయవంతం చెయ్యండి

**కంకిపాడు 19 అక్టోబర్ (వార్తా ప్రభ, ప్రతినిధి)** వ్యవసాయ రంగంపై ఎదుర్కొనే సమస్యలపై నిర్వహించే జాతీయ సదస్సును విజయవంతం చేయాలని తగ్గిపాడు వ్యవసాయ శాఖ మండల పార్టీ అధ్యక్షులు పి. దుర్గారావు, వి. శివ శంకర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సమస్యలపై విజయవాడలో నిర్వహించే కార్యక్రమంలో, రైతులు, కౌలు రైతులు పార్టీ ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా స్థాయి రైతు నాయకులు, కౌలు సంఘం నాయకులు పాల్గొంటారు.

# వరద బాధితులకు స్పెషలిస్టు వైద్య సేవలు

- రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాటు. - జీవితంలో ముందుకెళ్లాలంటే ఆరోగ్యం అత్యంత ప్రధానం. - రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ ఎం.బబిత.





**విజయవాడ, అక్టోబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** వరద ప్రభావంతో విజయవాడలోని అనేక ప్రాంత ప్రజలు ఇబ్బందిపడ్డారని.. మనం హాయిగా జీవించాలన్నా, జీవితంలో ముందుకెళ్లాలన్నా ఆరోగ్యంగా ఉండటం అత్యంత ముఖ్యమని, అందుకే ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ (డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్) ఎం.బబిత తెలిపారు. శనివారం విజయవాడ అర్బన్ పరిధిలోని న్యూ వాంబే కాలనీ యూపీహెచ్‌సీలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎం.బబిత.. సెకండ్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ కమ్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జ్ ఎ.సత్యానంద్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని తదితరులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం.బబిత మాట్లాడుతూ గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్యాట్రన్ ఇన్ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, గౌరవ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ మార్గనిర్దేశనంతో వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసినట్లు వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పోలీస్ శాఖ సహకారంతో శిబిరాన్ని ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఈ శిబిరం ద్వారా వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు కార్డియాలజిస్టుతో పాటు గైనకాలజిస్టు, చిన్నపిల్లల వైద్య నిపుణులు, కంటి వైద్య నిపుణులు, ఫిజీషియన్ తదితర స్పెషలిస్టు వైద్య సేవలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా రూ. 3 లక్షలలోపు వార్షికాదాయం ఉన్నవారు, మహిళలు, పిల్లలు, ఎస్సీ, ఎస్టీలు, వరదలు వంటి విపత్తు ప్రభావిత ప్రజలు తదితరులకు న్యాయ సలహా, సహాయం కోసం ఉచితంగా లాయర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇందుకు జిల్లా, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించొచ్చని తెలిపారు. అదేవిధంగా 15100 హెల్ప్‌లైన్ టోల్‌ఫ్రీ నంబరుకు కూడా ఫోన్ చేయొచ్చని రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ సెక్రటరీ ఎం.బబిత వివరించారు.

**63 రకాల వైద్య పరీక్షలు: డా. ఎం.సుహాసిని** డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని మాట్లాడుతూ వరద ప్రభావానికి వాంబే కాలనీ తీవ్ర ప్రభావానికి గురైందని.. ఇక్కడి ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చేందుకు స్పెషలిస్టు వైద్యులతో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈసీజీ, ఎకో పరీక్షల నిర్వహణకు కూడా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 63 రకాల వైద్య పరీక్షలతో పాటు 172 రకాల మందులను అందుబాటులో ఉంచినట్లు డా. ఎం.సుహాసిని వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ డిప్యూటీ సెక్రటరీ డా. హెచ్.అమర రంగేశ్వరరావు, సీఐ వెంకటేశ్వర్లు, డీపీఎంవో డా. నవీన్, డీపీవో మహేశ్, న్యాయ సేవాధికార సంస్థ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్ భవన్ కు 10 కోట్లు కేటాయించడం హర్షణీయం

- టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామి దాసు



**విజయవాడ పశ్చిమ అక్టోబర్ 19 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గురునానక్ కాలనీలోని ఎంపి కేశినేని శివనాథ్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో టిడిపి క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ఈటె స్వామి దాసు శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఈటె స్వామి దాసు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల జరిగిన మైనార్టీ శాఖ మంత్రి తో అధికారులతో సమావేశమై క్రైస్తవ సమస్యలపై సమీక్ష నిర్వహించారు. గత టిడిపి ప్రభుత్వం హయాంలో క్రిస్టియన్ భవనం నిర్మాణం కొరకు రెండు ఎకరాలు కేటాయించి 16 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసి భవన నిర్మాణం 90 శాతం పనులు పూర్తి చేశారు. వైకాపా ప్రభుత్వము రాగానే క్రిస్టియన్ భవనం మూత పడిపోయింది అనేకసార్లు క్రిస్టియన్ భవన్ వద్ద ధర్నాలు నిరసన చేసిన జగన్మోహన్ రెడ్డికి చీమకుట్టినట్టుగా కూడా లేదన్నారు. మిగిలిన 10 శాతం పూర్తి చేయలేదు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డ ఉన్న కాలంలో క్రిస్టియన్ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే క్రైస్తవ పెద్దలు క్రిస్టియన్ భవన్ గురించి గానీ క్రైస్తవ సమస్యల గురించి గానీ రాష్ట్రంలో వరద వలన చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లకపోయినా క్రైస్తవుల పట్ల ప్రేమతో క్రిస్టియన్ భవన్ కు 10 కోట్ల కేటాయించి పనులు ప్రారంభం చేయవలసిందిగా అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. క్రైస్తవులకు పవిత్ర పుణ్యక్షేత్రము జెరూసలేం యాత్రకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవలసినదిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. క్రైస్తవ సమాధుల కు స్థలాలు సరిపోగా క్రైస్తవులు ఇబ్బంది పడకూడదని అధికారులు పరిశీలించి త్వరగా స్థలాలను కేటాయించాలని కలెక్టర్లకు ఆదేశించారన్నారు. సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయంతో క్రైస్తవ సమాజం హర్షం వ్యక్తం చేశారు. క్రైస్తవ ఓట్లతో గత ఐదేళ్లగా రాష్ట్రాన్ని పాలించిన జగన్ రెడ్డి క్రైస్తవులను సర్వనాశనం చేశాడన్నారు. పవిత్రమైన తిరుపతి లడ్డు లో జంతు అవశేషాల నుండి తీసిన నెయ్యిని వాడి హిందూ వుల మనోభావాలనుజగన్ రెడ్డి దెబ్బతీశారన్నారు. జగన్ కి క్రైస్తవుల పట్ల కానీ, హిందువుల పట్ల కానీ గౌరవం విశ్వాసం లేదన్నారు. మత సామరస్యాన్ని కాపాడడంలో విఫులుడయ్యాడన్నారు. సీఎం చంద్రబాబు క్రైస్తవుల పట్ల, గౌరవం నమ్మకం విశ్వాసం కలిగిన వ్యక్తి అని అన్నారు. క్రైస్తవ సమాజం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలుకలిగి ఉంటారని రాష్ట్ర అధ్యక్షుడు ఈటెస్వామి దాసు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు మోహన్రావు, రాష్ట్ర కార్యదర్శి సుహాసిని క్రిస్టియన్స్ సీనియర్ నాయకులు చార్లెస్ పాల్గొన్నారు.

### తిరుపతి సిటీ చాంబర్ ఆధ్వర్యంలో

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతోత్సవం



**తిరుపతి, అక్టోబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** అబ్దుల్ కలాం ట్రస్ట్, తిరుమల తిరుపతి దేవస్థానం మరియు రోటరీ ఆధ్వర్యంలో భారత రత్న ఏ.పి. జె.అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలను స్థానిక మహతి కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ముందుగా ఏ.పి. జె.అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాలను ఇస్రో ఓ. ఎస్. డి. లక్ష్మణ కుమార్, శాస్త్రవేత్త భవాని కుమార్, ఇంటర్నేషనల్ వెటర్నరీ శాస్త్రవేత్త కరుణానిధి, తిరుపతి సిటీ ఛాంబర్ అధ్యక్షులు ఆయుబుఖాన్, సర్వీస్ సివిల్ ఇంటర్నేషనల్ జాతీయ అధ్యక్షులు వై.ఎస్. యాదవ్, జూనియర్ ఛాంబర్ జాతీయ ఉపాధ్యక్షులు హర్షవర్ధన్ తదితరులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా ఇస్రో ఓ. ఎస్. డి. లక్ష్మణ కుమార్ మాట్లాడుతూ భారతదేశం గర్వించే మహానుభావుడు, డాక్టర్ అబ్దుల్ కలాం జయంతిని జరుపుకుంటున్నామని. "పీపుల్స్ ప్రెసిడెంట్" అని ప్రాచుర్యం పొందిన కలాం , తన సమర్థత, ధైర్యం, సేవా దృక్పథంతో మన దేశానికి అమూల్య సేవలను అందించారని, ఆయన భారతదేశం కోసం కలలు కన్నది కేవలం సాంకేతిక రంగంలో మాత్రమే కాకుండా, సమగ్రంగా అభివృద్ధి చెందిన సమాజం. "అభివృద్ధి చెందిన భారతదేశం" అన్న కలం గారి కల ప్రతి భారతీయునికి ప్రేరణగా నిలుస్తోంది అన్నారు. డా. హసీనా మాట్లాడుతూ ప్రజాసేవా పరంగా డాక్టర్ అబ్దుల్ కలాం ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకపోయినా, భారత రాష్ట్రపతిగా పనిచేయడం ఒక గొప్ప సంఘటన. ఆయన రాష్ట్రపతిగా ఉన్నప్పుడు భారత రాజ్యాంగానికి ఇచ్చిన గౌరవం, ప్రజలతో ఉన్న అనుబంధం ప్రత్యేకంగా గుర్తించదగినవి అని తెలిపారు. అనంతరం సిటీ ఛాంబర్ అధ్యక్షులు ఆయుబుఖాన్ మాట్లాడుతూ రాష్ట్రపతి భవన్ లో వివిధ సందర్భాలలో డాక్టర్ అబ్దుల్ కలాం ని కలిసినప్పటి జ్ఞాపకాలను స్మరించుకొంటు, డాక్టర్ అబ్దుల్ కలాం యువత కోసం ఎంతగానో శ్రమించారని. "యువత కలలు కంటూ కూర్చోకూడదు, ఆ కలలను సాకారం చేసుకోవాలని" ఆయన ఎప్పుడూ చెప్పేవారని, విద్య, క్రమశిక్షణ, కఠోర శ్రమ ద్వారా ఏదైనా సాధ్యం అని నమ్మిన కలాం గారి మార్గదర్శనం ప్రతి ఒక్కరికి మార్గం చూపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం ట్రస్ట్ నిర్వాహకులు భాషా, ఇస్రో శాస్త్రవేత్త భవాని కుమార్, ఇంటర్నేషనల్ వెటర్నరీ శాస్త్రవేత్త కరుణానిధి, సర్వీస్ సివిల్ ఇంటర్నేషనల్ జాతీయ అధ్యక్షులు వై.ఎస్. యాదవ్, జూనియర్ ఛాంబర్ జాతీయ ఉపాధ్యక్షులు హర్షవర్ధన్, ప్రో. స్టాన్లీ జయకుమార్ తదితరులు ప్రసంగించారు. అనంతరం కలాం జాతీయ ఫెలోషిప్ అవార్డులను మురుగేషన్, కొండూరు అశోక్ కుమార్ రాజు, కె.శాంతి, డా. సూర్యప్రకాష్ రెడ్డి, కె.సుధీర్, కలాం జీవిత సాఫల్య అవార్డ్ ను ప్రో.స్టాన్లీ జయకుమార్ కి, కాలం విశిష్ట సేవ అవార్డును గోపీనాథ్, షేక్ హసీనా భాను గారికి అందించడం జరిగినది. అనంతరం ఈ సందర్భంగా నిర్వహించిన ఎక్సిబిషన్, మరియు వివిధ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు జ్ఞాపికలను అందించారు. ఈ సందర్భంగా అక్షయ క్షేత్రం , పాస్, ఆభయక్షేత్ర, నవజీవన్ సంస్థల స్పెషల్ చిల్డ్రన్ వారిచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రముఖ ఎల్ , టి శాస్త్రవేత్త దొడ్డగ శేఖర్ ఏర్పాటుచేసిన భోజనాలుఅందరిని అలరించాయి

## పట్టభద్రుల ఓటు నమోదు పై టిఎన్టీయుసి అవగాహన పిలుపు



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ఉమ్మడి కృష్ణాజిల్లా, గుంటూరు జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి గా కూటమి బలపరిచిన ఆలపాటి రాజేంద్రప్రసాద్ (రాజా) పోటీ చేస్తున్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఇండస్ట్రియల్ ఏరియాలో పరిశ్రమల్లో గల గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ అర్హత కలిగిన వారందరినీ కలిసి పట్టభద్రుల ఓట్లు నమోదు చేయించుకోవాలని ప్రతి ఒక్కరికి ఓట్లు నమోదు పత్రాన్ని ఫామ్ 18 అందజేస్తూ అవగాహన కల్పించారు టిఎన్టీయుసి నాయకులు. ఫోటో మీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోన్ - 3 ఇంచార్జి రెంటపల్లి శ్యామ్ మరియు మైలవరం నియోజకవర్గ టి ఎన్ టి యు సి అధ్యక్షులు బూరుసు శివ, టి ఎన్ టి యు సి ఎన్.టి.ఆర్ జిల్లా కార్యదర్శి పళ్లెం సుబ్బారావు ఓటును అభ్యర్థించారు.

## కొర్రపాటి మరియమ్మ చిత్రపటానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.



**కలిదిండి అక్టోబర్ 19 (వార్తా ప్రభ)** వైస్సార్సీపీ ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు, కైకలూరు మాజీ శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు ఈ రోజు మధ్యాహ్నం కలిదిండి మండలం, చిన తాడినాడ సీలింగ్ కాలనీ లో వైసీపీ నాయకులు కొర్రపాటి వెంకటేశ్వరరావు భార్య కొర్రపాటి మరియమ్మ కి జరిగిన జ్ఞాపకార్థ కూడిక లో పాల్గొని వారి చిత్ర పటమునకు పూల మాల వేసి నాయకులతో కలసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరితో పాటు సర్పంచ్ గండికోట ఏసుబాబు,జంపన చినరాము, జమ్ము సురేష్,పెన్మెత్స ఏడుకొండలరాజు,కొప్పుల త్రిమూర్తులు,యాళ్ల స్టీవెన్సన్, నంగెడ్డ మురళీకృష్ణ,కొర్రపాటి సుబ్బారావు,కడితేలా నాని, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాల మేళవింపు మన పండుగలు.



**చల్లపల్లి: అవనిగడ్డ: అక్టోబర్ 19 (వార్తాప్రభ ప్రతినిధి)** బారతీయ సంస్కృతి సంప్రదాయాలు ఆచార వ్యవహారాలను మన పండుగలు ప్రతిబింబిస్తాయని విజయ క్రాంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దుట్టా శివరామ ప్రసాద్ అన్నారు. శనివారం అట్లతద్ది పండుగ సందర్భంగా స్థానిక కళాశాల ఆవరణలో ఉయ్యాల ఏర్పాటు చేసి పండుగ విశిష్టత, సాంప్రదాయ ఆచార వ్యవహారాలపై అవగాహన కల్పించారు. ఆహ్లాదకర వాతావరణంలో ఉత్సాహంగా ఉల్లాసంగా విద్యార్థినిలు, బోధన, బోధనేతర మహిళా సిబ్బంది పాల్గొని కేరింతలతో పండుగ జరుపుకున్నారు.

## ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు



**కంకిపాడు అక్టోబర్ 19 (వార్తా ప్రభ, ప్రతినిధి)** మండలంలోని కోలవెన్ను గ్రామ హరిజనవాడలో సుమారు 30 లక్షల ఎన్ .ఆర్.జి.ఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో పెనమలూరు నియోజకవర్గం శాసనసభ్యులు సహకారంతో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిహెచ్. సురేష్, ఎంపీడీవో అనూష, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు తుమ్మల జగదీష్, కూటమి ప్రతినిధులు బొబ్బ శ్రీను, ఇమాన్యుల్, జాన్, ఆదినారాయణ, అయ్యప్ప, గణపతి, దారం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపండుగ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు వీరమల్లు నరసింహారావు,కొడాలి వినోద్.

### బొమ్మనంపాడు,వనుదుర్రు,దేవపూడి గ్రామాల్లో సిసి రోడ్లకు శంకుస్థాపన.

**ముదినేపల్లి అక్టోబర్ 19 (వార్తా ప్రభ)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పిలుపుమేరకు పల్లె పండగ వారోత్సవాల సందర్భంగా ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గం,ముదినేపల్లి మండలం, బొమ్మినంపాడు పంచాయతీలో, వనుదుర్రు పంచాయతీలో మరియు దేవపూడి పంచాయతీలో నరేగా నిధులతో మంజూరైన సీసీ రోడ్లు శంకుస్థాపన చేసిన కైకలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ వీరమల్ల నరసింహారావు మరియు పర్యాటక అభివృద్ధి శాఖ డైరెక్టర్ కోడలి వినోద్,ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమాలని విజయవంతం చేశారు.



# మండలంలో 57 రహదారుల నిర్మాణానికి రూ.5.20 కోట్లు

## మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

## పల్లెపండుగ లో భాగంగా రహదారుల అభివృద్ధికి భూమిపూజ



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాల్లో 6480 మీటర్ల పొడవునా 57 రహదారుల నిర్మాణానికి రూ.5.20 కోట్ల నిధులను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుంచి



కేటాయించినట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని దాములూరు, కొటికలపూడి, కేతనకొండ, కాచవరం,ఈలప్రోలు గ్రామాలలో పల్లెపండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రహదారుల నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు.రూ.2కోట్లతో దాములూరు నుంచి చెవిటికల్లు క్రాస్ రోడ్ అభివృద్ధికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ చిలుకూరులో 290 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.20 లక్షలు,దాములూరులో 473 మీటర్ల పొడవునా 4 రహదారులకు నిర్మాణానికి రూ.30 లక్షలు,ఈలప్రోలు 320 మీటర్ల పొడవునా 2 రహదారులకు నిర్మాణానికి రూ.30 లక్షలు,గుంటుపల్లిలో 2290 మీటర్ల పొడవునా 19 రహదారుల నిర్మాణానికి రూ.1.65 కోట్లు,జూపూడి 700 మీటర్ల పొడవునా 6 రహదారుల నిర్మాణానికి రూ.55 లక్షలు,కాచవరంలో 300 మీటర్ల పొడవునా 2 రహదారుల నిర్మాణానికి రూ.30 లక్షలు,కేతనకొండలో 429 మీటర్ల పొడవునా 7 రహదారుల నిర్మాణానికి రూ.45.50 లక్షలు,కొటికలపూడిలో 485 మీటర్ల పొడవునా 6 రహదారుల నిర్మాణానికి రూ.45 లక్షలు,మూలపాడులో 765 మీటర్ల పొడవునా 6 రహదారుల నిర్మాణానికి రూ.75 లక్షలు,తుమ్మలపాలెంలో 428 మీటర్ల పొడవునా 4 రహదారులకు నిర్మాణానికి రూ.25.40 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి శ్రీ అక్కల రామ్మోహనరావు, జంపాల సీతారామయ్య, రామినేని రాజా, స్థానిక ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేట మున్సిపాలిటీలో వైసీపీ ఖాళీ



**జగ్గయ్యపేట అక్టోబర్ 19 (వార్తప్రభ)**జగ్గయ్యపేట మున్సిపాలిటీలో బలమైన వైసీపీ బలహీనపడుతోంది. ఆపార్టీకి చెందిన 11 మంది కౌన్సిలర్లు వైసీపీని వీడి జనసేన తీర్థం పుచ్చుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయ భాను ఆధ్వర్యంలో కౌన్సిలర్లు జగ్గయ్యపేట నుండి బయలుదేరి ఆపార్టీ కేంద్ర కార్యాలయానికి బయలుదేరి వెళ్లారు. శనివారం సాయంత్రం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన అధినేత పవన్ కల్యాన్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. మొత్తం 31 మంది కౌన్సిలర్లు ఉన్నారు. వీరిలో 11 మంది వైస్ఆర్సిపి కౌన్సిలర్లు శనివారం జనసేన అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో కొలగాని రాము (2), కాశీ అనూరాధ (3), తుమ్మల ప్రభాకర్ (6), సామినేని వెంటక కృష్ణప్రసాద్ (8), కాగటాని శివ కుమారి (13), తన్నీరు నాగమణి (16), సాదుపాటి రాజు (24), పాకాలపాటి సుందరమ్మ (26), మోరే సరస్వతి (27), షేక్ సిరాజ్ (28), పందుల రోశయ్య (30) కౌన్సిలర్లు వీరితోపాటు కో ఆప్షన్ సభ్యులుగా ఉన్న షేక్ ఖాదర్ బాబు, చైతన్య శర్మ కూడా జనసేనలో చేరారు. తామంతా రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# వ్యవసాయ సహాయకులకు శిక్షణా కార్యక్రమం!



**పొదలకూరు అక్టోబర్ 19 (వార్తాప్రభ)** పట్టణంలోని వ్యవసాయ కేంద్రంలో శనివారం సబ్–డివిజన్ స్థానిలోని ఐదు మండలాల వ్యవసాయ సహాయకులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రబీ సీజన్ లో వేరుశనగ పంటలో అధిక దిగుబడి సాధించే పద్దతులు పంటకు పట్టే తెగులు వాటి నివారణ పంట సస్యరక్షణ నిమ్మ పంటలో అధిక దిగుబడులు నిమ్మ తెగులును అరికట్టే విధానం ప్రకృతి వ్యవసాయం జీవామృతం ఘనామృతం ద్రవ జీవామృతం నూనె పంటల సాగు రైతులకు అందే పలు రకాల సబ్సిడీలు లాంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శివనాయక్ ఏఆర్ఎస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్న రాజేశ్వరి నెల్లూరు ఏడీఏ మారుతీదేవి ఏఓ మధులత సురేఖ దేవి మాలకొండయ్య హసీన పొదలకూరు చేజర్ల కలువాయి రాపూరు మనుబోలు మండలాల విఏఓ లు పాల్గొన్నారు.

# మొక్కులు చెల్లించుకున్న భక్తులు



**జగ్గయ్యపేట అక్టోబర్ 19 (వార్తా ప్రభ)** మండలంలోని కృష్ణా నదీతీరంలో ని వేదాద్రి గ్రామంలో వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయం ప్రాంగణంలో భక్తులు తాము స్వామి వారిని కోరుకున్న మొక్కుబడులను తీర్చినందుకు స్వామి వారి కి అఖండ దీపం తో మొక్కుబడి తీర్చుకున్నారు. అమ్మవారి పల్లకీ సేవ మేళతాళాలు నడుమ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేదాంతం శేషాచార్యులు పాల్గొన్నారు .

# విషవాయువులును గాలిలోకి వదులుతున్న పరిశ్రమలు

–ప్రాణాలు పోతున్న పట్టించుకుని పిసీబీ అధికారులు...
–ప్రభుత్వం వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి...
–బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు రవిసింగ్



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 19 (వార్తాప్రభ)** : జీడిమెట్ల, బొల్లారం కాజిపల్లి, పారిశ్రామికవాడలోని రసాయన పరిశ్రమలు రాత్రివేళ వర్షం పడితే చాలు ఏరులై పారుతున్న రసాయనాలు విషవాయువులతో తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు.. రాత్రి అయ్యింది అంటే చాలు కాలనీ, బస్తీలలో పొగమంచులా విష వాయువులు కమ్ముకుంటున్నాయి. ఈ వాయువులు పీల్చి అనేక మంది రోగాల బారిననపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని రసాయన పరిశ్రమలను మూసివేయాలి అని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ డిమాండ్ చేశారు. కార్మిక నాయకుడు రవిసింగ్ మాట్లాడుతూ పారిశ్రామిక వాడలో రసాయన ఘాటుతో నిత్యం ఇబ్బంది పడుతున్న ప్రజలు కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులకు ఫిర్యాదు చేసిన ఏమాత్రం చలనం ఉండడం లేదని. గతంలో పిసిబి కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే కొంత సమయం కేటాయించి పట్టించుకునేవారని. ఇప్పుడు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరుఎత్తినట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వం, పిసిబి అధికారులు. వెంటనే స్పందించి విషవాయులను కొలిచే యంత్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.

# ఆదరించండి ....ఉద్యోగులకు అండగా ఉంటా – రాజ్ కుమార్ యాదవ్



**తిరుపతి : అక్టోబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)**పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లో పనిచేస్తున్న ఉద్యోగస్తుల కోసం నిర్వహిస్తున్న టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంక్ ఎన్నికలలో తనను ఆదరించి అఖండ మెజారిటీతో గెలిపిస్తే ఉద్యోగులకు అండగా ఉంటానని గంగా రాజ్ కుమార్ యాదవ్ ఉద్యోగస్తులకు పిలుపునిచ్చారు. చైర్మన్ అడుసుపల్లి వాసు బలపరిచిన, టీటీడీ ఎంప్లాయిస్ మాజీ కార్యనిర్వహ కార్యదర్శి వెంకట



రామచంద్ర యాదవ్ ప్రతిపాదిస్తున్న గంగా రాజ్ కుమార్ యాదవ్ శనివారం టీటీడీ ఉద్యోగస్తుల, యూనియన్ నాయకులతో కలిసి భారీ ర్యాలీగా పరిపాలన భవనం వద్దకు తరలివచ్చి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం రాజ్ కుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ జరగబోయే తిరుమల తిరుపతి దేవస్థానం ఎంప్లాయిస్ కోపరేటివ్ బ్యాంక్ ఎన్నికలలో తనను ఆదరించి గెలిపించాలని ఆయన ఉద్యోగస్తులను కోరారు. బ్యాంకును అభివృద్ధి పథంలో తీసుకుపోవడమే కాకుండా ఉద్యోగస్తులకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. గత 26 సంవత్సరాలుగా ఉద్యోగస్తుల కోసం నిరంతరం అంకితభావంతో సేవ చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రధానంగా ఉద్యోగస్తుల కోసం ఉద్యోగులపై అధిక వడ్డీ భారం పడకుండా వడ్డీ రేటును తగ్గించడానికి కృషి చేస్తానని, సభ్యులకు లోన్ మంజూరు కోసం లెక్క కట్టే 20 సార్లు ఉన్న బేసిక్ పె 30 సార్లు మార్చడానికి కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా బ్యాంక్ సభ్యులకు సకాలంలో డివిడెంట్ అందేలా కృషి చేస్తానన్నారు .డివిడెంట్ పై ప్రస్తుతం ఇస్తున్న 15.63 శాతం వడ్డీ రేటును 20% నుండి 25% వరకు పెంచడానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు .సభ్యులకు ఫిక్స్ డిపాజిట్లు పై అత్యధికంగా తొమ్మిది పర్సెంట్ నుండి పది పర్సెంట్ వరకు వడ్డీని ఇచ్చే విధంగా చూస్తానన్నారు. టీటీడీ లో విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన ఉద్యోగులకు కూడా టీటీడీ ఎంప్లాయిస్ కోపరేటివ్ క్రెడిట్ సొసైటీలో సభ్యత్వం ఇచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. అంతేకాకుండా టీటీడీ ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు వచ్చేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. టీటీడీ ఉద్యోగులకు ప్రస్తుతం ఇచ్చిన ఇంటి స్థలంలో పూర్తిగా టీటీడీ నిధులతో అభివృద్ధి పనులు జరిగాలా చేస్తానని తెలిపారు. టిటిడిలో ఇప్పటివరకు ఎవరైతే విధులు నిర్వహిస్తున్నారో వారందరికీ ఇంటి స్థలాలు వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీం నందు తిరుపతిలో చిన్న మరిన్ని కార్పొరేట్ హాస్పిటలకు అందుబాటులోకి తీసుకొని వచ్చేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి తనవంతు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా ఉద్యోగస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఉద్యోగస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సఫాయి కర్మచారిస్ ఉద్యోగస్తులకు నెల నెల జీతం ఇవ్వాల్సిందే

**తిరుపతి : అక్టోబర్ 19 (వార్తా ప్రభ ప్రతినిధి)** రుయా ఆసుపత్రి లో పారిశుద్ధ్య కార్మికుల నేషనల్ కమిషన్ చైర్మన్ ఎం. వెంకటేషన్ రుయా ఆసుపత్రి పారిశుద్ధ్య కార్మికులతో నేరుగా చర్చించి వారి సమస్యల గురించి విరివిగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమము రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా పారిశుద్ధ్య కార్మికులు వారి సమస్యల గురించి వారి పడుతున్న బాధలు గురించి, ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు , కొంతమంది మహిళలు లేసి గత మూడు నెలలుగా మాకు జీతాలు సరిగా ఇవ్వడం లేదని , సరిగా డ్యూటీలు కూడా మాకు వేయడం లేదని, కమిషన్ ముందు వారి యొక్క సమస్యల గురించి తెలిపారు. కమిషన్ చైర్మన్ వెంటనే ఏ వన్ యాజమాన్యం వారిని పిలిపించి పది రోజుల్లో జీతాలు చెల్లించవలసిందిగా కంటస్వరంతో వినిపించారు. ఏ వన్ కాంట్రాక్టర్ పది రోజుల్లోపు పారిశుద్ధ్య కార్మికుల జీతాలు చెల్లిస్తామని తెలిపారు. ఇకమీదట ఈ.సీ.ఐ, జీ.పీ.ఎఫ్. తదుతరి అంశాలన్నీ కూడా త్వరగా పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించాలని కాంట్రాక్టు కు ఆయన తెలిపారు. వెంటనే నేషనల్ కమిషన్ సఫాయి కర్మ చారి చైర్మన్ ఈ సమస్యలు అన్నిటిని కూడా డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ నరసింహులు తో ఫోన్లో విషయాలన్నీ మాట్లాడారు. డి.ఎం.ఈ వెంటనే ఈ సమస్యల్ని పరిష్కరిస్తామని, నేషనల్ సఫాయి కర్మ చారి కమిషన్ చైర్మన్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి ఏ ఆర్ ఎం ఓ డాక్టర్ హరికృష్ణ, అసిస్టెంట్ కమీషనర్ , లేబర్ చిన్న లాలప్ప, డిప్యూటీ డైరెక్టర్, లైసెన్ ఆఫీసర్ రమణ, రూపేష్, ఏడి దాతేశ్వరీ, ఏవో రమేష్ , ఆఫీస్ సూపెరిటెండెంట్ గిరి ప్రసాద్, పారిశుద్ధ కార్మికులు ఏ వన్ కాంట్రాక్టర్, యాజమాన్యము, ఎస్ వి వైద్య కళాశాల పిఆర్వో వీర కిరణ్ తదుతరులు పాల్గొన్నారు.

# ఈ రోడ్డులో వెళ్లేదెలా......?

- అత్యంత దుర్భరంగా ఇబ్రహీంపట్నం ఖిల్లా రోడ్డు
- ఒకవైపు భారీ గుంతలు...... మరోవైపు బురద.....



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 19(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఖిల్లా రోడ్డులో ప్రయాణం అత్యంత దుర్భరంగా మారింది. నిత్యం వందలాది భారీ లోడుతో బూడిద లారీలు తిరుగుతున్నాయి. బూడిద పై కోట్ల వ్యాపారం జరుగుతుంది. బూడిద బంగారంలా మారింది. దీంతో బూడిద రవాణా భారీగా జరుగుతుంది అది కూడా నిబంధనలకు విరుద్ధంగా. రవాణా పెరగటంతో స్థానిక ప్రజలకు కష్టాలు కూడా పెరిగాయి.మరి ముఖ్యంగా ఖిల్లా రోడ్డు వాసుల కష్టాలు వర్ణతీత. బూడిద తట్టుకోలేక స్థానిక ప్రజలు ధర్నా చేస్తే, తుతు మంతం చర్యల్లో భాగంగా అధికారులు బూడిద ఎగరకుండా నీళ్లు చల్లుతున్నారు. దీంతో పాటు రోడ్ అంతా బురదగా మారి ప్రయాణికుల ఒంటిపై పడుతుంది. పెనం మీద నుంచి పొయ్యిలో పడుతున్నట్టు అయింది. బురద రోడ్డులో ప్రయాణం అందరికీ తెలిసిందే. బూడిద పడితే కనీసం దులుపుకుంటాం బురద ఎక్కడ కడుక్కోం.నడుచుకుంటూ వెళ్తున్న వారి బాధలైతే చూడ్డానికి అత్యంత దీనంగా మారాయి. పక్కనుండి వెళ్తున్న లారీల బురద బట్టల పై పడి తిరిగి ఇంటికి వెళ్లి మార్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యార్థుల బాధలు చెప్పలేం చూడలేం.మరొకక భారీ గుంతలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. గతంలో సాధారణ ఎన్నికల కౌంటింగ్ సమయంలో కొంతమెర రోడ్డు వేశారు. ప్రస్తుతం మిగిలిన రోడ్డు మారింది. కనీసం గుంతలు పూడ్చలేని దౌర్భాగ్య స్థితిలో అధికారులు ఉన్నారంటే ఆశ్చర్యం కలగక మానదు.

# సత్యమ్మ తల్లి వార్షికోత్సవం

## భారీ అన్నదాన కార్యక్రమం



**జగ్గయ్యపేట అక్టోబర్ 19 (వార్తా ప్రభ)**పట్టణం ఆర్టీసీ కాలనీలో వేంచేసి ఉన్న సత్యమ్మ తల్లి దేవస్థానం 14 వ వార్షికోత్సవం శనివారం జరిగింది. వార్షికోత్సవ కార్యక్రమంలో భాగంగా సత్యమ్మ తల్లికి ఉదయం పంచామృత అభిషేకాలు ఆలయ అర్చకులు సాంబయ్య నిర్వహించారు. ఏడు గంటలకు చండీ హోమము. మహాలక్ష్మి హోమం, గణపతి హోమం, రుద్ర హోమం నిర్వహించారు, 10 గంటలకు భక్తులుచే పాల పొంగలి కార్యక్రమం, కుంకుమ పూజ నిర్వహించారు. మరియు 12 గంటల నుండి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆలయ ప్రైవేట్ ఇంప్రూవ్మెంట్ కమిటీ వారు. పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొని అనంతరం తీర్థప్రసాదాలు స్వికరించారు. మధ్యాహ్నం జరిగే అన్నదాన కార్యక్రమానికి భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. మరియు ఆదివారం నాడు సత్యమ్మ తల్లి ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ వారు తెలియజేశారు.

# హైస్కూలులో డిస్లెక్షియా ఫర్ వాక్ అవగాహన సదస్సు!

**పొదలకూరు అక్టోబర్ 19 (వార్తాప్రభ)** బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం డిస్లెక్షియా ఫర్ వాక్ అనే అవగాహన సదస్సు మరియు ర్యాలీ నిర్వహించారు.




నిర్దిష్ట అభ్యసన వైకల్యాలు ఉన్న ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, అభ్యసన సమస్యలను అధిరోహించే మార్గాలను తెలియజేయడం లాంటివి ఈ కార్యక్రమం ద్వారా చేయవచ్చని ప్రధానోపాధ్యాయులు సనత్ కుమార్ అన్నారు. దివ్యాంగుల చట్టం– 2016 ప్రకారం ఇరవై ఒక్క రకాల వైకల్యాల్లో నిర్దిష్ట అభ్యసన వైకల్యం ఒకటిని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా విభిన్న ప్రతిభావంతులకు స్కాలర్షిప్లు మరియు అలవెన్స్ తో పాటు పదవ తరగతి మార్కుల్లో కూడా మినహాయింపు ఇవ్వడం జరుగుతుందని స్పెషల్ ఎడ్యుకేషన్ సహోపాధ్యాయులు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు సుధాకర్, ప్రసాద్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి



**పొదలకూరు అక్టోబర్ 19 (వార్తాప్రభ)** గర్భవతులు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకోవాలని పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ శ్రీకావ్య అన్నారు. శనివారం ఎమ్మార్వో కాలనీలోని పలువురు గర్భవతులతో ఆమె మాట్లాడారు. వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భవతులకు వైద్యపరంగా ఏ సమయంలో ఎలాంటి అవసరం వచ్చినా ఆశా కార్యకర్తకు కానీ, ఆరోగ్య సహాయకులకు కానీ తెలియజేయాలన్నారు. అత్యవసరమైతే 108 వాహనం ద్వారా పొదలకూరు సిహెచ్‌సి లో వైద్యం పొందాలన్నారు. అనంతరం కాలనీ ప్రజలకు పలు జాగ్రత్తలు తెలిపారు. దోమకాటు బారిన పడకుండా దోమతెరలు వాడాలని, ఇళ్ల పరిసరాల్లో నీళ్లు నిల్వ వుంచరాదన్నారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కలిగి వుండాలన్నారు. కాచి చల్లార్చిన నీళ్ళని తాగడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఆరోగ్య సహాయకురాలు ఎం రాధాకుమారీ, సాని శివప్రసాద్, ఆశా కార్యకర్తలు సీత, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# ముదినేపల్లిలో అంబేద్కర్ విగ్రహం తొలగింపు పై దళిత నాయకులు ఫిర్యాదు.

## అంబేద్కర్ అవమానించారు.కేసు నమోదు చేయాలని కోరిన దళిత నాయకులు.

## దళితుల పట్ల అవమానకరంగా ప్రవర్తించిన నేషనల్ హైవే కాంట్రాక్టర్ పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు.



**ముదినేపల్లి అక్టోబర్ 19 (వార్తా ప్రభ)**కైకలూరు నియోజకవర్గం, ముదినేపల్లి మండలం, ముదినేపల్లి బస్టాండ్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహం తొలగింపు పై దళిత నాయకులు ఈరోజు ముదినేపల్లి ఎస్సై కు ఫిర్యాదు చేశారు. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించేటప్పుడు, దళితులందరికీ దైవ సమానుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించేటప్పుడు బూటు కాళ్లతో తొలగించారని, అవమానకరంగా వేలాడదీసి వ్యాన్ పై కొంత దూరం తీసుకెళ్లారని, అంబేద్కర్ విగ్రహాన్ని దళితులను కించిపరిచేలా తొలగించడం జరిగిందని, ఈ విధంగా తొలగించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టి తగు చర్యలు తీసుకోవాలని, దళిత నాయకుడు అంబేద్కర్ విగ్రహం పట్ల అవమానకరంగా ప్రవర్తించిన నేషనల్ హైవే సిబ్బందిపై తగ్గిన చర్యలు తీసుకోవాలని ముదినేపల్లి దళిత నాయకులు ముదినేపల్లి ఎస్సై కు ఫిర్యాదు చేశారు.

# స్వర్ణాంధ్ర @ 2047 విజన్ లక్ష్యాలతో 20 సూత్రాల కార్యక్రమం అమలు

● 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్




**అమరావతి, అక్టోబరు 19 (వార్తాప్రభ) :** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ 2047 అమల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో రూపొందిస్తున్న స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాల సాధన దిశగా 20 సూత్రాల కార్యక్రమం అమలు చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ తెలిపారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర బీజేపి పెద్ద సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో ఈ బాధ్యతలను చేపట్టడం జరిగిందంటూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రధాన నరేంద్ర మోదీ 2047 నాటికి 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దేశంగా భారత దేశాన్ని అభివృద్ధి పర్చాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ 2047 కార్యక్రమాన్ని చేపడితే, 2.40 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేయాలనే లక్ష్యంతో ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల డబుల్ ఇంజన్ సర్కార్ కృషితో ఈ లక్ష్య సాధనను ఎంతో సునాయాసంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాధిస్తారు అనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇందుకై కేంద్ర ప్రాయోజిక పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. ఈ లక్ష్య సాధనకు అనుగుణంగా రాష్ట్రంలో 20 సూత్రాల కార్యక్రమాన్ని అందరి సహకాంతో అమలు చేసే దిశగా తాను ముందుకు అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. దేశంలో ఆర్థిక, రాజకీయ మరియు సామాజిక మహిళా సాధికారత లక్ష్యంగా దేశ ప్రధాని నరేంద్ర మోదీ పనిచేస్తున్నారని, ఇదే అంశం తమ ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారన్నారు. దేశంలోని నిరుపేద మహిళలు అందరినీ లక్షాదికారులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో "లాక్ పతీ దీదీ" పథకాన్ని అమలు చేయడంతో పాటు చట్టసభలో మహిళా ప్రాతినిధ్యం పెంచాలనే లక్ష్యంతో మహిళలకు 1/3 వవంతు రిజర్వేషన్ ను వచ్చే ఎన్నికల నుండి అమలు చేసేందుకు కూడా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా రాష్ట్రంలో మహిళా సాదికారత సాధనకు రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా పలు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అయితే గత ప్రభుత్వం ఐదేళ్లలో కేంద్ర నిధులను దారి మళ్లించి తమ ఇష్టాను సారం వినియోగించుకోవడం వల్ల కేంద్ర ప్రాయోజిత పథకాలు రాష్ట్రంలో సక్రమంగా అమలు కాలేదన్నారు. 2019 ఆగష్టు మాసంలో కేంద్రం జల్ జీవన్ మిషన్ ను ప్రారంభించే సమయంలో దేశవ్యాప్తంగా 16.75 శాతం గ్రామీణ గృహాలకు ట్యాప్ కనెక్షన్ ఉంటే అప్పటికే రాష్ట్రంలో 32 శాతం గ్రామీణ గృహాలకు ట్యాప్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. 2022 డిశంబరు నాటికి దేశ వ్యాప్తంగా 70 శాతం గృహాలకు ట్యాప్ కనెక్షన్లు పెరిగ్గా, రాష్ట్రంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కేవలం 35 శాతం గృహాలకే ట్యాప్ కనెక్షన్లను పరిమితం అయ్యాయన్నారు. ఫలితంగా ప్రస్తుత రేట్ల ప్రకారం వ్యయం అధికంగా పెరిగిపోవడం వల్ల గతంలో కేవలం రూ.26 వేల కోట్లతో పూర్తి కావాల్సి పనులు నేడు రూ.54 వేల కోట్లకు పెరిగిపోయాయన్నారు. అయినప్పటికీ ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రి ఎంతో శ్రద్ధ చూపుతూ అందుకు తగ్గట్టుగా మ్యాంచింగ్ నిధులను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి కేంద్ర ప్రాయోజిక పథకాలను పెద్ద ఎత్తున రాష్ట్రంలో వినియోగించుకునేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని, అందుకు అనుగుణంగా మరియు నీతీఆయోగ్ స్థిరమైన అభివృద్ధి సూచికలకు అనుగుణంగా రాష్ట్రంలో 20 సూత్రాల కార్యక్రమాన్ని అమలు పర్చేందుకు శక్తి వంచన లేకుండా తాను కృషి చేస్తానని ఆయన తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకమైన నేషనల్ గోకుల్ మిషన్ పథకం క్రింద రాష్ట్రంలో ఆవు నేయి ఉత్పత్తిని పెద్ద ఎత్తున పెంచాలనే లక్ష్యంతో ఈ మిషన్ అమలుకు మరియు జల్ జీవన్ మిషన్ అమలుకు తాము అత్యంత ప్రాధాన్యత నిస్తూ తొలి కార్యక్రమాలను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రాయోజిత పథకమైన జల్ జీవన్ మిషన్ ద్వారా రాష్ట్రంలో ప్రతి గ్రామంలోని ప్రతి గృహానికి సురక్షితమైన మంచి నీటిని అందించాలనే లక్ష్యంతోను మరియు కేంద్ర నుండి గ్రామ పంచాయితీలకు వచ్చే నిధులను సకాలంలో అందజేసి గ్రామ పంచాయితీల స్వావలంబనకై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదేటి పవన్ కళ్యాన్ కృషి చేస్తున్నారన్నారు. యువతలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను పెద్ద ఎత్తున మెరుగపర్చాలనే లక్ష్యంతో రాష్ట్రంలో స్కిల్ సెన్సస్ (నైపుణ్య గణన) ను రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐ.టి. శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ నేతృత్వంలో చేపట్టడం జరిగిందన్నారు. దేశంలోనే తొలి సారిగా రాష్ట్రంలో చేపట్టిన ఈ వినూత్న గణన వల్ల సరైన వ్యక్తికి సరైన ఉద్యోగ అవకాశాలు దొరుకుతాయనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. రైతుల సంక్షేమార్థం వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఈ మధ్యకాలంలో పెంచడమే కాకుండా ఫసల్ భీమా యోజనా పథకాన్ని కేంద్రం ఎంతో సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పేద, మధ్యతరగతి ప్రజల జీవనోపాదికి ఆసరాగా నిలిచేందుకై సామాజిక భద్రతా కార్యక్రమం అమల్లో భాగంగా ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన పథకాన్ని పెద్ద ఎత్తున అమలుచేస్తూ దేశంలో 80 కోట్ల మందికి, రాష్ట్రంలో 2.70 కోట్ల మందికి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఉచితంగా ఆహార ధాన్యాలను పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. నిరుపేదలకు శాశ్వత గృహవసతి కల్పనకై దేశంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజనా పథకాన్ని అమలు చేయడం జరుగుచున్నదని, ఇప్పటికే ఈ పథకం క్రింద 4 కోట్ల గృహాలను పూర్తి చేయడం జరిగిందని, అదనంగా మరో 3 కోట్ల గృహాలను మంజూరు చేస్తున్నట్లు కేంద్ర ప్రకటించిందన్నారు. ఈ పథకం క్రింద రాష్ట్రానికి అత్యదిక మొత్తంలో 25 లక్షలను గృహాలను కేంద్ర మంజూరు చేసిందని, వాటి నిర్మాణం గత ఐదేళ్లలో ఎంతో మందకొడిగా సాగిందని, ప్రస్తుత ప్రభుత్వం వాటి నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నదన్నారు. ప్రతి గృహానికి సోలార్ విద్యుత్ ఉత్పత్తి కొరకు ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకాన్ని కేంద్రం అమలు చేస్తున్నదన్నారు. ఈ పథకం క్రింద ఉత్పత్తి అయ్యే అదనపు విద్యుత్ ద్వారా ఆదాయాన్ని సమకూర్చే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ పథకాన్ని రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపయోగించుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్ద ఎత్తున చొరవ చూపుతున్నారన్నారు.

# సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం ఎక్స్‌ప్రెస్ వేగంతో పనిచేస్తుంది : ఎమ్మెల్యే వెనిగండ్ల

● గుడ్లవల్లేరు మండలం పల్లె పండుగలో రూ.2.69 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..




**గుడివాడ,అక్టోబరు 19 (వార్తాప్రభ) :** ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ వేగంతో పనిచేస్తుందని.. ఏళ్లుగా అపరిస్కృతంగా ఉన్న సమస్యలను అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లో కూటమి ప్రభుత్వం పరిష్కరించిందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడ్లవల్లేరు మండలంలోనీ పోలిమెట్ల,శేరి కల్వపూడి, అంగులూరు, చంద్రాల, విన్నకోట గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో కూటమి పార్టీల నేతలు, ప్రజలతో కలిసి ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం పాల్గొన్నారు. పర్యటనలో భాగంగా రూ.1.21 కోట్లతో కుచ్చికాయలపూడి గ్రామంలో బీటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాము....పోలిమెట్ల గ్రామంలో రూ.19.12లక్షలు, శేరి కల్వపూడిలో రూ. 26లక్షలు, అంగలూరులో రూ. 23 లక్షలు, చంద్రాల గ్రామంలో రూ.26 లక్షలు, విన్నకోటలో రూ. 34 లక్షలు..... మొత్తం రూ.2.69 కోట్ల నిధులతో ఆయా గ్రామాల్లో చేయనున్న సిసి రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామాల్లో జరిగిన సభల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ నాలుగు నెలల కూటమి ప్రభుత్వ పాలనలో గుడివాడ నియోజకవర్గంలో రూ.23 కోట్ల నిధులతో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించామని.. ఒక్క గుడ్లవల్లేరు మండలంలోనే రూ.7.50 కోట్లతో రోడ్లు అభివృద్ధి చేస్తున్నామని తెలియచేశారు. గత ఐదేళ్లుగా అధ్వాన్నంగా ఉన్న రోడ్లపైనే వైకాపా నేతలు తిరిగారని కనీసం గుప్పెడు మట్టి పోసి రోడ్లపై గుంతలు పూడ్చే ప్రయత్నం కూడా చేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. అతి త్వరలో గుడివాడ నియోజకవర్గం లోని గ్రామాల ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే రాము అన్నారు. ఇప్పటికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఇప్పటికే 44 గ్రామాల్లో నీటి నాణ్యత పరీక్షలు పూర్తి అయ్యాయనీ.. ఇన్నేళ్ల ప్రజల నీటి కష్టాలకు కూటమి ప్రభుత్వంలో పరిష్కారం లభిస్తుందని ఎమ్మెల్యే రాము తెలియచేశారు. పల్లె పండుగ కార్యక్రమాల్లో జనసేన పార్టీ ఇన్చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఎమ్మార్వో లోక రాజు, ఎంపిడిఓ సారథి, ఏఈపిఆర్ నాగేశ్వరరావు, డిఈపిఆర్ రవి, టిడిపి నేతలు చేకూరు జగన్ మోహన్ రావు, వల్లభనేని వెంకట్రావు, అడుసుమిల్లి చిట్టిబాబు, వి. శివప్రసాద్, బొప్పన శివప్రసాద్, పొట్లూరి రవి, తాతారావు, కొడాలి రామరాజు, చాపరాల బాలాజీ, పోలవరపు వెంకట్రావు, చాపరాల రాజా, సురగాని ప్రసాద్, సుబ్రమణ్యం, ఈడే మోహన్, కాగిత నరేంద్ర, గోవాడ శివ, తోట చిన్నా, వెంకటరత్నం, కొప్పినేని పిచ్చేశ్వరరావు, బుర్ర నాగేశ్వరరావు, కంచర్ల ప్రకాష్ లతో పాటు ఆయా గ్రామ పార్టీలకు చెందిన టిడిపి, జనసేన పార్టీల నాయకులు.. ప్రభుత్వ శాఖల అధికారులు.. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజాభిష్టం మేరకు గ్రామాల అభివృద్ధి: ఎమ్మెల్యే పంతం నానాజీ

● రీ సర్వేతో ఆక్రమణలు, కబ్జాలు స్వాధీనం

● గత ప్రభుత్వం మాదిరి శిలాఫలకాలపై ఫోటోలు వేయం- పండుగలా పల్లె పండుగ వారోత్సవాలు



**కాకినాడ రూరల్/కరప,అక్టోబరు 19 (వార్తాప్రభ) :** ప్రజాభిష్టం మేరకే గ్రామాలు అభివృద్ధి చేయడం జరుగుతుందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం వెంకటేశ్వరరావు (నానాజీ ) కరప మండలం, పేపకాయల పాలెం,పెనుగుదురు,నడకుదురు,గురజనా పల్లి ,ఉప్ప లంక,గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం మాట్లాడి గ్రామాల అభివృద్ధికి 4500 కోట్లు నిధులు మంజూరు చేయించిన ఘనత మన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కే దక్కుతుంది అని అన్నారు.దీనిలో కాకినాడ రూరల్ నియోజకవర్గానికి రూ.12 కోట్ల 63 లక్షల నిధులు, కాకినాడ రూరల్ మండలానికి రూ.8 కోట్ల 70 లక్షలు, కరప మండలానికి రూ.3 కోట్ల 93 లక్షలు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే పంతం నానాజీ కృతజ్ఞతలు తెలిపారు. అందులో భాగంగా కరప మండలం కరప గ్రామానికి 88.6 రూ. లక్షలు నిధులు కేటాయించబడింది అందులో భాగంగా పేపకాయల పాలెం, పెనుగుదురు రూ.35 లక్షల నిధులతో, నడకుదురు రూ. 60 లక్షల నిధులతో, గురజనాపల్లి రూ.5 లక్షలు, ఉప్పలంక రూ. 5 లక్షల నిధులతో నూతన రోడ్లకు శంకుస్థాపన కార్యక్రమంలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పాల్గొని స్థానిక కూటమి నాయకులు,సంబంధిత అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పంతం నానాజీ మీడియాతో మాట్లాడుతూ త్వరలో భూములు,పుంతలు రీ సర్వే చేయడం జరుగుతుందని,ఈ సర్వే లో ఆక్రమణలకు ,కబ్జాలకు గురైన స్థలాలను స్వాధీనం చేసుకుని హక్కు దారులకు అందజేయడం జరుగుతుందని అన్నారు.గత ప్రభుత్వ హయాంలో వేల కోట్ల రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం చేసి పొలాలు సర్వే చేసి ఆ సరిహద్దులో భూ యజమానిలా తన ఫోటో ఉన్న సరిహద్దు రాళ్ళు వేసుకున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ ను తీవ్రంగా తప్పుపట్టారు.అలాగే అభివృద్ధి పనులు వివరాలు తెలిపే శిలాఫలకాలపై తన ఫోటో,తన తండ్రి ఫోటో వేయించుకున్న ఘనులని ఆయన ఎద్దేవా చేశారు.ఎన్ డి ఏ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమాలోచనలో భాగంగా నేడు గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం తద్వారా పుంత రోడ్లు అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పన, ఇళు లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇండ్ల స్థలం ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. ప్రతి గ్రామంలో రంగులతో ముగ్గులు వేసి,మామిడి ఆకులతో తోరణాలు, అరిటాకులతో పరిసర ప్రాంతాలను అందంగా ఆకర్షణీయంగా తీర్చిది పండుగ వాతావరణంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సంభందిత శాఖల. కరప మండల ఎంపీడీవో అనుపమ,టీడీపీ సీనియర్ నాయకులు మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు , కాకినాడ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, నురుకుర్తి వేంకటేశ్వర రావు,కరప మండల జనసేన పార్టీ అధ్యక్షులు బండారు మురళి, కరప మండల టిడిపి పార్టీ అధ్యక్షులు దేవు వెంకటేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీలు యు.నిర్మలాదేవి, చంద్రకళ,ఎం.సురేష్, వారీజ, కరప గ్రామ సర్పంచ్ సాదే ఆశా జ్యోతి లోహి దాస్, గురజానపల్లి సర్పంచ్ అనుసూరి శ్రీనివాసరావు, నడకుదురు సర్పంచ్ దేగల లలిత కుమారి,భోగి రెడ్డి కొండలరావు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి భోగి రెడ్డి గంగాధర్, మాజీ వైస్ ఎంపీపీ యాసలపు దుర్గా ప్రసాద్,యాళ్ల పండు,గంటా నానిబాబు,తుమ్మలపల్లి మాచరావు,మాజీ ఎంపిటిసి.రెడ్డిపల్లి నారాయణరావు, సలాది తారక రామ్ ,తుమ్మల సత్యనారాయణ, తుమ్మలపల్లి గోవిందు, మెండు గోవిందు,పాండ్రంగి రాజు,గుబ్బల భవానీ సత్తిబాబు, గోరస వెంకటర రమ్య, కొ ప్పిశెట్టి శ్రీనివాస్,ఏపీవో రమణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ పథకం అర్హులు ఎంపికపై సమగ్ర సర్వే చేయాలి..

● కాంగ్రెస్ పార్టీ గుడివాడ ఇంఛార్జి వడ్డాది రాజేష్




**గుడివాడ,అక్టోబరు 19 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి విశ్వ పథకం కింద చేతి వృత్తి పనివారు ఎన్నికల ముందు ఆన్లైన్ చేయగా అర్హులు జాబితా ఎంక్వయిరీ లో మున్సిపల్ కార్యాలయ అధికారులు పేరులు తొలగించడం విడ్డరంగా ఉందని గుడివాడ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వడ్డాది రాజేష్ విమర్శించారు. శనివారం స్థానిక వడ్డాది ట్రస్టు ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ పథకాన్ని దేశవ్యాప్తంగా 13 వేల కోట్లతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంటే ఆన్లైన్ చేసుకునే లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన గ్రామాల్లో పట్టణాల్లో ఆన్లైన్ లబ్ధిదారులను ఫోన్ ద్వారా ఎంక్వయిరీ చేసి పేర్లు తొలగించడం వలన లబ్ధిదారుల నిరాశ కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. స్వయం ఉపాధి పొందుటకు విశ్వకర్మ ఎంతగానో ఉపయోగపడుతుందని.. విశ్వకర్మలో ట్రైనింగ్ అయిన వారికి స్టైఫండ్ తో పాటు, పనిముట్లు అలాగే వ్యాపారం పెట్టుకొనుటకు మూడు లక్షల దాకా హామీ రహిత రుణం లభిస్తుందన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వాధికారులు నిర్లక్ష్యం వహించి అర్హులు అయిన లబ్ధిదారులకు కూడా పేర్లు తొలగించడం ద్వారా ఎన్నో ఆశలు పెట్టుకున్న పేదవారు ఆందోళన గురి అవుతున్నారని ప్రభుత్వ అధికారులు పీఎంఈజిపి పీఎం స్వా నిధి అనేది ముద్ర లోన్లు తీసుకున్న లబ్దిదారుల వరకే పేర్లు తొలగించాలని డ్వాక్రా గ్రూపులలో ఉన్న వారిని కూడా పేర్లు తొలగించడం శోచనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో విశ్వకర్మ పథకాన్ని కూటమి ప్రభుత్వ అధికారులతో సమగ్ర సర్వే చేసి అర్హులు అయిన వారికి మరొక్కసారి సమగ్ర సర్వే చేసి వారికి న్యాయం చేయవలసినదిగా వడ్డాది రాజేష్ కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ యువజన పార్టీ నాయకుడు వడ్డాది శివకృష్ణ, సదర్ల నాగేంద్ర, సత్యవతి లు పాల్గొన్నారు.

# ఎల్ సి ఆఫ్ గుడివాడ ప్రగతి వారీ ఆధర్యంలో వృద్ధులకు వస్త్రాలు పంపిణీ..



**గుడివాడ,అక్టోబరు 19 (వార్తాప్రభ) :** శుక్రవారం లైన్స్ క్లబ్ ఆఫ్ గుడివాడ ప్రగతి వారీ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ జిఎల్టి కో-ఆర్డినేటర్ ఎన్వివిఎస్వి ప్రసాద్ వితరణతో 1వ వైస్ ప్రెసిడెంట్ గవర్నర్ ఆంజనేయులు, జడ్సి వి. కృష్ణ కిషోర్ మరియు అధ్యక్షులు నల్లారి శేషగిరిరావు ల చేతులమీదుగా పాటీమీద కరుణాపీటం వృద్ధాశ్రయం లోని 15 మందికి దుప్పట్లు మరియు టవల్స్ అందజేయడం జరిగింది. తదుపరి ఆఫీసర్స్ క్లబ్ లో జడ్సి వి. కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో జోన్ మీట్ జరిగింది. ఈ కార్యక్రమములో అధ్యక్షులు నల్లారి శేషగిరిరావు, ట్రెజరర్ రవికుమార్, 1వ వైస్ ప్రెసిడెంట్ విజయ భాస్కర్ రావు, ఆర్ఎస్ మల్లంపల్లి వెంకట్రావు, డి. పైడేశ్వరరావు, కృష్ణంరాజు మరియు ఎల్ సి ఆఫ్ గుడివాడ సభ్యులు హాజరయ్యారు.

# శ్రీ జలదీశ్వర స్వామి హుండీ ఆదాయం రూ. 93,552/- లు



**గుడివాడ,అక్టోబరు 19 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా ఘంటసాల మండలం ఘంటసాల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ జలదీశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ స్వామి వారి హుండీని బందరు డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసరావు పర్యవేక్షణలో శనివారం లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈ.ఓ. యార్లగడ్డ వాసు మాట్లాడుతూ జలదీశ్వర స్వామి ఆలయ హుండీలోని నగదును లెక్కించగా ఆరు నెలలకు గాను రూ.93,552లు ఆదాయం వచ్చినట్లు తెలియజేశారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో గొర్రెపాటి వెంకట రామకృష్ణ (ట్రస్టీ), అర్చకులు చావలి కృష్ణ కిషోర్, దాలిపర్తి చలపతిరావు, బోయపాటి రామారావు, నారగం నాగ మల్లేశ్వరరావు, నవీన్, దేవదాయ శాఖ అధికారులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన మద్యం విధానానికి.. తూట్లు పొడుస్తున్న దుకాణదారులు




**కంకిపాడు,అక్టోబరు 19 (వార్తాప్రభ) :** గత ప్రభుత్వం మద్యం దుకాణాల పేరుతో స్కాములు, దోపిడీలు, కల్తీలు, నాశరకం మందు జగనన్న బ్రాండ్ల అమ్మి ప్రజల సొమ్ము దోచుకోవడం, కాకుండా అనారోగ్యం పాలు చేశారని ఆరోపణ చేసిన కూటమి పార్టీలు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాణ్యమైన మధ్యాన్ని, అన్ని బ్రాండ్లు తక్కువ ధరకు అందించాలని కల్తీ మద్యాన్ని పూర్తిగా నిషేధించి, ప్రైవేటు దుకాణాలు ద్వారా మద్యం అమ్ముకొనే కొత్త మద్యం పాలసీని ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. దీనిలో భాగంగానే ప్రభుత్వం డిపాజిట్ కట్టిన వారికి డ్రా ద్వారా షాపులు కేటాయించారు. లైసెన్సుదారులు ప్రభుత్వం జారీ చేసిన గుడికి, బడికి, నేషనల్ హైవే కి 100 మీటర్ల లోపు ఉండడానికి వీల్లేదు, నివాస గృహాల మధ్య ఉండకూడదు, దుకాణాలకు దేవుడి పేర్లు పెట్టకూడదు, ఈ నిబంధనలు పాటిస్తూ దుకాణాలు పెట్టుకొని నిర్వహించాలి. ఈ నిబంధనలు దుకాణదారులు పాటిస్తున్నారంటే, పాటించకుండా నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివరాల్లోకి వెళితే కంకిపాడు మండలానికి 7 మద్యం దుకాణాలకు అనుమతులు వచ్చాయి. అనుమతులు పొందిన వారు దుకాణాలు ఏర్పాటు చేసి అమ్మకాలు సాగిస్తున్నారు. పునాదిపాడు హైవే సర్వీస్ రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన వైన్ షాపు హైవే కి 100 మీటర్లోపు ఉందని, గన్నవరం రోడ్డు కుడలిలో ఏర్పాటు చేసిన షాపు, రంగా బొమ్మ ఎదురుగా ఉన్న షాపు, గొడవర్రు రోడ్డులో ఉన్న షాపు, గోసాల వంతెన దిగువ ఉన్న షాపు, నివాస గృహాల మధ్యలో, గుడికి, బడికి, ప్రధాన రహదారికి దగ్గరలో ఉన్నాయని, దేవుడు దేవుడు పేర్లు పెట్టారని ఆరోపిస్తున్నారు. ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మాలి కానీ విరుద్ధంగా రాత్రిపూట 10: 30 వరకు అమ్ముతున్నారని. పర్మిట్ రూములకు పర్మిషన్ లేకుండా దుకాణాల వద్ద మద్యం తాగి రోడ్లపై ఊగుత, సేవించుటకు వచ్చినవారి వాహనాలు ప్రధాన రహదారిపై పార్కు చేయటం వలన బాటసారులు, ప్రయాణికులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బెల్టు షాప్ నిర్వహించే వారికి ఎన్ని బాటిల్స్ కావలిస్తే అన్ని బాటిల్స్ ఇస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత జరుగుతున్న నిఘా నిర్వహించి, పరిశీలించి చర్యలు తీసుకోవలసిన ఎక్సైజ్ ,పోలీస్ శాఖ వారు ఏమయ్యారంటే మామూళ్ల మత్తులో జోగుతున్నారు అని విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం అమలు చేసి నూతన మద్యం విధానం పారదర్శకంగా అమలు జరగాలంట సంబంధిత ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించాలని కోరుకుంటున్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188